మీడియాకు సంబంధించిన అన్ని విషయాల కోసం 9246213493
సహాయ
మీడియా సర్వీసు రి.
3-7-255,మన్సూరాబాద్,ఎల్బీనగర్,హైదరాబాద్-68

www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

అనుక్షణం
# నవభూమి
ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్
హైదరాబాద్ | 09 బుధవారం | అక్టోబర్ 2024 | పేజీలు 8-12 | వెల: రూ.6 | సంపుటి:3 సంచిక: 23
Navabhoomi daily fallows..

ANU FURNITURE®
HYDERABAD | BENGALURU
Call: +91 9100913033, 8688003033



# ప్రజాస్వామ్యానికి పట్టం!

◆ తుపాకులకు చెక్ పెట్టి.. ప్రజాస్వామ్యాన్ని గెలిపించిన కాశ్మీరీయులు
◆ ఎన్నికల బహిష్కణకు పిలుపు ఇచ్చిన ప్రజలే బారులు తీరి ఓట్లు
◆ ఎన్సీ,కాంగ్రెస్ కూటమికి పట్టం గట్టిన కాశ్మీరీ ప్రజలు
◆ కాషాయ పార్టీని దెబ్బ తీసిన 370 ఆర్టికల్

2

**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో:** ఉగ్రవాదం, వేర్పాటువాద ఉద్యమాలతో సతమ తమయ్యే జమ్మూకశ్మీర్‌లో ప్రజాస్వామ్యం వెల్లివిరుస్తోంది. తరచూ బంద్‌లు, తుపాకీ చప్పుళ్లతో మార్మోగే కశ్మీర్ లోయ మార్పునకు సిద్ధమైనట్లు తెలుస్తోంది.
ఒకప్పుడు ఎన్నికల బహిష్కరణకు పిలుపునిచ్చిన ప్రజలే.. తాజా ఎన్నికల్లో పోలింగ్ బూత్‌ల ముందు బారులు తీరడం, ప్రభుత్వాన్ని ఎన్నుకున్న తీరు మార్పునకు సంకేతంగా కనిపిస్తోంది. కశ్మీరీ ఓటర్లు నేషనల్ కాన్ఫరెన్స్-కాంగ్రెస్ కూటమికే పట్టం కట్టారు.

**సంచలన నిర్ణయమే అయినప్పటికీ..**
జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించిన ఆర్టికల్ 370ని రద్దుచేస్తూ కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. దీని నుంచి కొంత వ్యతిరేకత వ్యక్తమైంది. అయినప్పటికీ జమ్మూ కశ్మీర్ అభివృద్ధి నినాదమే తమ

## ఒమర్ అబ్దుల్లానే ముఖ్యమంత్రి



నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత ఫరూక్ అబ్దుల్లా కీలక వ్యాఖ్యలు చేశారు. తన కుమారుడు ఒమర్ అబ్దుల్లానే ముఖ్యమంత్రి బాధ్యతలు చేపడుతారని తెలిపారు.
"పదేళ్ల తర్వాత ప్రజలు తమ తీర్పును తెలియజేశారు. ఆగస్టు 5 నాటి నిర్ణయాన్ని (2019లో ఆర్టికల్ 370 రద్దు **మిగతా 2లో**

# బీజేపీ హ్యాట్రిక్!

◆ ఎగ్జిట్‌పోల్ అంచనాలు తలకిందులు..
◆ హర్యానాలో బీజేపీ ఘన విజయం
◆ ఉదయం నుంచి కాంగ్రెస్‌దే ఆధిక్యత
◆ మధ్యాహ్నానికి బీజేపీదే గెలుపు
◆ ఈవిఎంలలో మతలబు జరిగిందన్న కాంగ్రెస్

గెలిచిన పోగట్
50 స్థానాల్లో బీజేపీ



2

**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో**
హర్యానా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఐపీఎల్ మ్యాచ్‌ను తలపిస్తున్నాయి. ఫలితాల్లో తొలి రౌండ్‌లో ట్రెండ్స్ పూర్తిగా యూటర్న్ తీసుకుని తీవ్ర ఉత్కంఠ రేపాయి.
తొలి రౌండ్‌లో 65 స్థానాల్లో అధిక్యం కనబర్చిన కాంగ్రెస్ పార్టీ, రెండో రౌండ్‌లో 40 స్థానాలకు పడిపోయింది. అనూహ్యంగా తొలిరౌండ్‌లో 25 స్థానాల్లో అధిక్యక కనబర్చిన బీజేపీ 45 స్థానాల్లో ఆధిక్యం కనబర్చింది. తర్వాత అన్ని రౌండ్లలోనూ బీజేపీ ఆధిక్యం కొనసాగిస్తుంది. ట్రెండ్స్ అవే కొనసాగుతున్నాయి. దీంతో హ్యాట్రిక్ విజయం దిశగా బీజేపీ దూసుకుపోతోంది. 2019 ఎన్నికల్లో బీజేపీ 40 సీట్లు గెలవగా జేజేపీతో కలిపి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈసారి 50 స్థానాల్లో బీజేపీ ఆధిక్యం కనబరుస్తోంది. మ్యాజిక్ ఫిగర్‌ను దాటిపోయింది. ఎగ్జిట్ పోల్స్ అన్నీ హర్యానా హస్తగతం అవుతుందని అంచనా వేశాయి. కానీ, వాస్తవ పరిస్థితి అందుకు పూర్తిగా విరుద్ధంగా ఉంది. ఎవరి అంచనాలకు చిక్కకుండా హర్యానా ఓటర్లు బీజేపీకి మూడోసారి అధికారం కట్టబెట్టారు. తొలి రౌండ్ ఫలితాల తర్వాత స్వీట్లు పంచుకున్న కాంగ్రెస్ నేతలు ఇప్పుడు కామ్ అయ్యారు.

**ఒక్కసారిగా మారిన ట్రెండ్స్..**
మొదటి రౌండ్ కౌంటింగ్ తర్వాత కాంగ్రెస్ 65 స్థానాల్లో ఆధిక్యం కనబర్చింది. దీంతో క్లీన్‌స్వీప్ ఖాయమని అంతా భావించారు. భూపేంద్ర హుడా కాంగ్రెస్ విజయం ఖాయమని, ప్రజలు మార్పు కోరుకున్నారని ప్రకటించారు. కానీ, రెండో రౌండ్ నుంచి ఒక్కసారిగా ట్రెండ్స్ మారిపోయాయి. రౌండ్ రౌండ్‌కు బీజేపీ లీడ్ పెంచుకుంటూ పోతోంది. ప్రస్తుతం బీజేపీ 50 స్థానాల్లో అధిక్యత కనబరుస్తుండగా, కాంగ్రెస్ 35 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. దీంతో బీజేపీ అధి కారం దాదపు ఖాయమే అన్న అభిప్రా యం వ్యక్తమవుతోంది. ఈ ఎన్నికల్లో బీజేపీని గద్దె దించేందుకు కాంగ్రెస్ కిసాన్, జవాన్, పహిల్వాన్ నినాదాన్ని ప్రజల్లోకి బలం గా తీసుకెళ్లింది. కానీ, అవేవీ పనిచేయలేదు. ఎగ్జిట్ పోల్స్ అన్నీ తలకిందులయ్యాయి.

# టాలీవుడ్ తీరుపై గుస్సా?

● నాగ్ ఫ్యామిలీపై కొండా సురేఖ వ్యాఖ్యలు
● ఉపసంహరించుకున్నా ఆగని టాలీవుడ్ పెద్దల ట్రోల్స్
● టీపీసీసీ నేత మహేష్‌కుమార్‌గౌడ్ విజ్ఞప్తి చేసినా వినిపించుకోని టాలీవుడ్
● టాలీవుడ్ తీరుపై ఆగ్రహంగా ఉన్న రేవంత్‌రెడ్డి

2



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** తెలుగు సినీ పరిశ్రమకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చివరి హెచ్చరిక జారీచేసిందా? అనే ప్రశ్నకు రాజకీయ, సినీ విశ్లేషకులు ఔననే సమాధానం ఇస్తున్నారు.
నాగార్జున-కొండా సురేఖ విషయంలో టాలీవుడ్ అతిగా స్పందించిందని కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. ఈ విషయాన్ని ఇంతటితో వదిలేయాలని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చాలా వినమ్రంగా విజ్ఞప్తి చేశారు. అయినప్పటికీ టాలీవుడ్ కు చెందినవారు మాత్రం తమ విమర్శల దాడిని కొనసాగించారు. మహేష్ కుమార్ గౌడ్ సీరియస్‌గా హెచ్చరిక చేయకుండా వినమ్రంగా అడగడం కూడా అలుసైపోయిందనే భావన వ్యక్తమవుతోంది.
రెండురోజుల క్రితం మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రెస్ మీట్ లో కొండా సురేఖపై ఎవరు ఒక్క మాట మాట్లాడినా ఆమె మాత్రం ఒంటరి కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలని కాంగ్రెస్ పార్టీ తరఫున హెచ్చరిక చేశారు. రాజకీయ, సినీ విశ్లేషకులు మాత్రం ఇది పార్టీ తరఫున హెచ్చరిక కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం తరఫున, రేవంత్ రెడ్డి తరఫున లాస్ట్ అండ్ ఫైనల్ వార్నింగ్ అని భావించాల్సి ఉంటుందన్నారు. కొండా సురేఖ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నానని ప్రకటించినప్పటికీ, సమంతకు క్షమాపణలు చెప్పినప్పటికీ టాలీవుడ్ పెద్దలు ఆగలేదు. విమర్శల దాడిని కొనసాగించారు.

# ఈవిఎం టాంపరింగేనా!?

◆ హరియాణాలో ఓటింగ్ సరళిపై కాంగ్రెస్ అనుమానం
◆ అన్ని సర్వేల్లోనూ కాంగ్రెస్‌కే ఆధిక్యత
◆ ఎన్నికల ప్రచార సరళిలో కూడా కాంగ్రెస్‌కు ఆదరణ
◆ బీజేపీ గెలుపుతో ఒక్కసారే కళ తప్పిన కాంగ్రెస్
◆ ఈవీఎంల ట్యాంపరింగ్ జరిగిందని కాంగ్రెస్ ఆరోపణ
◆ బీజేపీ గెలుపును ఆంగీకరించబోమని స్పష్టీకరణ



2

**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో**
హరియాణా ఎన్నికల కౌంటింగ్లో మొదట కనిపించిన ఫలితం పూర్తిగా మారిపోవడంతో కాంగ్రెస్ సపోర్టర్స్ తీవ్ర నిరాశ చెందారు. తొలి అరగంటలో 50 స్థానాల్లో కాంగ్రెస్ లీడింగ్లో ఉండటంతో వారంతా లడ్డూ, జిలేబీలు పంచుతూ సెలబ్రేషన్స్ చేసుకున్నారు.
కానీ, గెలుపు గుర్రాలు బీజేపీ వైపు ఉండటంతో కాంగ్రెస్ కార్యాలయం కళ తప్పింది. ముందుగా ఏర్పాటు చేసిన డప్పు కళాకారులను తిరిగి పంపించేస్తున్నారు.
కౌంటింగ్ ఆరంభంలో 50కి పైగా స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగిన కాంగ్రెస్ పార్టీ అనూహ్యంగా వెనుకబడింది. అధికార బీజేపీ లీడ్‌లోకి దూసుకొచ్చింది. ప్రభుత్వ ఏర్పాటుకు మేజిక్ ఫిగర్ 46 సీట్లు కాగా మధ్యాహ్నం 12 గంటల సమయానికి బీజేపీ అభ్యర్థులు 49 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతున్నారు. ఇదే ట్రెండ్ చివరి వరకు కొనసాగితే రాష్ట్రంలో బీజేపీ హ్యాట్రిక్ విజయం సాధించే అవకాశం ఉంటుంది. ఏకంగా ఏడు సంస్థల ఎగ్జిట్ పోల్స్ కాంగ్రెస్ పార్టీకి 55కు పైగా సీట్లు వస్తాయని అంచనా వేశాయి. బీజేపీ 26 స్థానాల్లో మాత్రమే విజయం సాధిస్తుందని లెక్కలు గట్టాయి. కానీ ప్రస్తుత సరళిని చూస్తుంటే ఫలితాలు భిన్నంగా వచ్చేలా కనిపిస్తున్నాయి. దీంతో కౌంటింగ్ మొదలు కాకముందే గెలుపు సంబరాలను మొదలుపెట్టిన కాంగ్రెస్ శ్రేణులు వెనక్కి తగ్గాయి. వేడుకలను నిలిపివేశాయి. హర్యానాలో ఈవీఎంల ట్యాంపర్-ఫలితాల్ని అంగీకరించబోమన్న కాంగ్రెస్..!
హర్యానాలో అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా ఇవాళ అనూహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం కాగా.. 9 గంటల కల్లా కాంగ్రెస్ పార్టీ భారీ సంఖ్యలో సీట్లతో ఆధిక్యంలో నిలిచింది.
దీంతో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో సంబరాలు మొదలయ్యాయి. అయితే గంటలోపే పరిస్థితి పూర్తిగా మారిపోయింది. 10 గంటల కల్లా బీజేపీ అనూహ్యంగా ఆధిక్యంలోకి వచ్చేయడం, ఆ తర్వాత తుది ఫలితాల్లోనూ బీజేపీ ఘన విజయం సాధించడం జరిగిపోయాయి.
దీనిపై కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా స్పందించింది. హర్యానాలో ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ నేతలు పవన్ ఖేరా, జైరాం రమేశ్ ఇవాళ స్పందించారు. హర్యానాలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను తాము అంగీకరించడం లేదని వారు తేల్చిచెప్పేశారు. ఈవీఎంలలో అవకతవకలు జరిగాయని, ప్రజల అభీష్టాన్ని బీజేపీ తారుమారు చేసిందని ఆరోపించారు. మధ్యాహ్నం వరకూ తాను ఈసీతో టచ్ లో

# విద్యుత్ శాఖలో ఉద్యోగాలకు త్వరలో భారీ నోటిఫికేషన్

◆ విద్యుత్ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులన్నింటినీ భర్తీ
◆ ఖమ్మం, వరంగల్ జిల్లాల విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష
◆ పదేళ్లుగా నిలిచిన పదోన్నతులను ఇప్పటికే పూర్తి చేశాం
◆ తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి




**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** విద్యుత్ శాఖలో ఉద్యోగాల భర్తీకి త్వరలోనే భారీ నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు.
విద్యుత్ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులన్నింటినీ భర్తీ చేస్తామన్నారు. ఖమ్మం, వరంగల్ జిల్లాల విద్యుత్ శాఖ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ.. "పదేళ్లుగా నిలిచిన పదోన్నతుల ను ఇప్పటికే పూర్తి చేశాం. విద్యుత్ సమస్యల పరిష్కా రానికి ప్రజలు 1912 నంబర్‌కు కాల్ చేయండి" అని సూచించారు.
"ఇటీవల వరదలకు నష్ట పోయిన ప్రజలను ఆదుకొనే చర్యలు చేపట్టాం. వరదల సమయంలో శ్రమించిన విద్యుత్ సిబ్బందికి అభినందనలు. ఫీజు రీయంబర్స్‌మెంటు, స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల చేస్తాం. దసరా కంటే ముందుగానే పెండింగ్ బకాయిలు విడుదల చేస్తాం" అని తెలిపారు.

# ఇండియా కూటమివైపు బిజూ జనతాదళ్ అడుగులు?

● కాంగ్రెస్, రాహుల్‌ను ప్రస్తుతిస్తున్న పార్టీ నేతలు
● భువనేశ్వర్, 'ఇండియా' కూటమిలో బిజద చేరనుందా?
● రాజకీయ సమీకరణాలు మారనున్నాయా?
● నవీన్ పట్నాయక్ రాహుల్‌తో 'చెయ్యి' కలుపుతారా?

2

**సమాన దూరం మాట మరిచారు**
బిజు పట్నాయక్ భాజపాను ఎప్పుడూ దూరంగానే ఉంచారు. మతతత్వశక్తులకు తాను దూరంగా ఉంటానని, లౌకిక వాదానికి కట్టుబడ్డానని చెప్పుకున్నారు. ఆయన మరణానంతరం రాజకీయాల్లోకి వచ్చిన నవీన్ భాజపాతో జట్టు కట్టారు. కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేశారు. తరువాత ఆ పార్టీతో సంబంధాలు బెడిసికొట్టాయి. మిత్రుల మధ్య దూరం పెరిగింది. అనంతరం తాము భాజపా, కాంగ్రెస్‌లకు సమాన దూరంలో ఉన్నామని నవీన్ పదేపదే చెప్పారు. మరోవైపు భాజపాతో లోపాయికారీ బంధం కొనసాగించారు. సార్వత్రిక ఎన్నికల ముందు ఈ పార్టీల మధ్య పొత్తు కోసం సుదీర్ఘ చర్చలు జరిగాయి. సమీకరణాలు కుదరక ఒంటరి పోరు చేశాయి. భాజపా అధికారంలోకి వచ్చింది. బిజద ప్రతిపక్షానికే పరిమితమైంది.



**ఊపందుకున్న విమర్శలు**
పరాజయం ఎరుగని బిజదకు ప్రజలు విపక్ష బాధ్యతలు అప్పగించారు. లోక్‌సభలో బిజద ఖాతా తెరవలేకపో యింది. దీన్ని ఆ పార్టీ నేతలు జీర్ణించుకోలే కపోతున్నారు. భాజపాపై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. రాజ్యసభలో 9గా ఉన్న సంఖ్యాబలం 7కి పడిపోయింది. ఇద్దరు బిజద రాజ్యసభ ఎంపీలు భాజపాలో చేరారు. ఈ పరిణామాలు బిజద పెద్దలకు ఆందోళనకు గురి చేశాయి.

# ఇద్దరు శాస్త్రవేత్తలకు భౌతికశాస్త్రంలో నోబెల్



**స్టాక్ హోమ్(స్వీడెన్)-నవభూమి బ్యూరో:** భౌతిక శాస్త్రంలో నోబెల్ ప్రైజ్ 2024ను జాన్ హాప్‌ఫీల్డ్, జాఫ్రీ హింటన్ కు ప్రకటించారు. వారు మెషిన్ లెర్నింగ్ లో పనిచేసినందుకు ఈ బహుమతి గెలుచుకున్నారు.స్వీడన్‌లోని స్టాక్ హోమ్‌లో ఉన్న రాయల్ స్వీడిష్ అకాడమి ఆఫ్ సైన్సెస్ ఈ విషయాన్ని మంగళవారం ప్రకటించింది.జాన్ హాప్‌ఫీల్డ్ డేటాలో ఇమేజ్‌లు , ఇతర నమూనాలను నిల్వ చేయగల , పునర్నిర్మించగల అనుబంధ మెమరీని సృష్టించారు. జాఫ్రీ హింటన్ డేటాలోని లక్షణాలను స్వయంచాలకంగా కనుగొనగల ఒక పద్ధతిని కనుగొన్నారు, ఇది చిత్రాలలోని నిర్దిష్ట అంశాలను గుర్తించడానికి ఉపయోగపడుతుంది. ఫిజిక్స్ నోబెల్ బహుమతి 11 మిలియన్ల స్వీడిష్ క్రోనార్ (సుమారు రూ.8.3 కోట్లు) నగదు పురస్కారంతో దక్కుతుంది.

# హైదరాబాద్‌లో భారీ స్కాం

రూ.7 వేల కోట్లతో పరారైన డీబీ బ్రోకింగ్ కంపెనీ ఛైర్మన్
అధిక లాభాలు ఆశ చూపి మోసం చేశారని ఫిర్యాదులు
ఛైర్మన్ దీపాంకర్ బర్మన్‌తో పాటు పలువురిపై కేసులు
హైదరాబాద్‌తోపాటు 5నగరాల్లో బర్మన్‌పై కేసులు


దీపాంకర్ బర్మన్

**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** అధిక లాభాల పేరుతో డబ్బులు వసూలు చేసి రూ.7 వేల కోట్ల స్కాంకు పాల్పడిన డీబీ బ్రోకింగ్ కంపెనీపై పోలీసులు కేసు నమోదు చేశారు. హైదరాబాద్ కేంద్రంగా జరిగిన ఈ స్కాం ప్రకంపనలు సృష్టిస్తోంది.డీబీ స్టాక్ బ్రోకింగ్ కంపెనీ తమను మోసం చేసిందంటూ బాధితులు సైబరాబాద్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అధిక లాభాలు ఆశ చూపి తమను మోసం చేశారని బాధితులు వాపోతున్నారు. వారి ఫిర్యాదు మేరకు డీబీ స్టాక్ బ్రోకింగ్ ఛైర్మన్ దీపాంకర్ బర్మన్‌తో పాటు పలువురిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. హైదరాబాద్‌తోపాటు ముంబయి, బెంగళూరు, కోల్‌కతా, గౌహతి, ఢిల్లీలో కేసులు నమోదయ్యాయి. భారీగా పెట్టుబడులు పెట్టించి స్టాక్ బ్రోకింగ్ ద్వారా డబ్బులు చెల్లించకుండా మోసాలకు పాల్పడినట్టు - **మిగతా 2లో**

# అట్టహాసంగా జాతీయ చలన చిత్ర అవార్డుల ప్రదానోత్సవం



**ఢిల్లీ-నవభూమి:** 70వ జాతీయ చలన చిత్ర అవార్డుల ప్రదానోత్సవం రాష్ట్రపతి భవన్‌లో మంగళవారం అట్టహాసంగా జరిగింది. విజేతలకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము..పురస్కారాలు అందజేశారు. 2022కి గానూ కేంద్రం ఉత్తమ చిత్రాలు, నటులు, సాంకేతిక నిపుణులను ఎంపిక చేసిన సంగతి తెలిసిందే.
ఉత్తమ నటుడిగా రిషబ్‌శెట్టి (కాంతార), ఉత్తమ నటిగా నిత్యా మేనన్ (తిరుచిత్రంబలం), మానసి పరేఖ్ (కచ్ ఎక్స్‌ప్రెస్) అవార్డు అందుకున్నారు. 'కార్తికేయ 2' దర్శకుడు చందూ మొండేటి, నిర్మాత అభిషేక్ అగర్వాల్ రాష్ట్రపతి నుంచి అవార్డు అందుకున్నారు. ఉత్తమ చిత్రంగా 'ఆట్టమ్' (మలయాళం), తెలుగు నుంచి ఉత్తమ ప్రాంతీయ చిత్రంగా 'కార్తికేయ 2' నిలిచిన సంగతి తెలిసిందే. మరోవైపు, మిథున్ చక్రవర్తి 'దాదా సాహెబ్ ఫాల్కే' పురస్కారం స్వీకరించారు.

**ఈ అవార్డు వారికి అంకితం: నిత్యా మేనన్**
"దాదాపు 15 ఏళ్ల కష్టానికి తగ్గ ప్రతిఫలం ఇది. చాలా ఆనందంగా ఉంది. ప్రస్తుతానికి దీన్ని బాధ్యతగా చూడకుండా సెలబ్రేట్ చేసుకోవాల్సిన తరుణమిది. నా సహ నటులు, 'తిరుచిత్రంబలం' బృందానికి ఈ అవార్డు అంకితమిస్తున్నా. మంచి దర్శకులు, రచయితలతో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఉన్నా" అని నిత్యా మేనన్ పేర్కొన్నారు.

**సినిమాకి బోర్డర్ లేదు: ఎ.ఆర్. రెహమాన్**
'పొన్నియిన్ సెల్వన్- 1'కు గానూ ఉత్తమ సంగీతం (నేపథ్యం) విభాగంలో అవార్డు అందుకున్నారు ఎ.ఆర్.రెహమాన్. ఆయన మాట్లాడుతూ.. "ప్రాంతం, భాష.. ఇలా సినిమాకి ఎలాంటి పరిధుల్లేవు. ఇది నేను అందుకున్న ఏడో జాతీయ అవార్డు. దీనికి కారకులైన ఫిల్మ్‌మేకర్స్ ముఖ్యంగా దర్శకుడు మణిరత్నానికి కృతజ్ఞతలు" అని అన్నారు.

# సాక్షులతో సహా కోర్టుకు హాజరైన నాగార్జున

2

◆ రాజకీయ దురుద్దేశ్యంతోనే కొండా సురేఖ్య వ్యాఖ్యలు

# నవభూమి

www.navabhoomi.in
www.epaper.navabhoomi.in

2 హైదరాబాద్
బుధవారం
09 . అక్టోబర్ . 2024


## పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి : ఆమ్రపాలి



**హైదరాబాద్-నవభూమి:** పారిశుద్ధ్య నిర్వహణపై(అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండాపారిశుద్ధ్య నిర్వహణ సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కమిషనర్ ఆమ్రపాలి చార్మినార్ జోన్ లోని అత్తాపూర్, రాజేంద్రనగర్, ఆరాంఘర్, మీర్ఆలం ట్యాంక్, బహదూర్పుర తదితర ప్రాంతాల్లో పర్యటించి పారిశుద్ధ్య నిర్వహణ, స్థితి గతులను పరిశీలించి అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పారిశుద్ధ్య నిర్వహణ సజావుగా జరగాలని, ఈ విషయంలో ప్రజలు పరిశుభ్రత పాటించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్వచ్ఛ ఆటోల కదలికలను, ఇంటింటికి వెళ్లి చెత్త సేకరించేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. అంటువ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరగాలన్నారు. దోమల నియంత్రణకు యాంటీ లార్వా ఆపరేషన్స్, ఫాగింగ్ తదితరాలను చేయాలని ఆదేశించారు. అదే విధంగా రోడ్లపై ఏర్పడిన స్పాట్హెూల్స్ను పూడ్చి వేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.



## స్కూల్స్ కోళ్లఫామ్లు కాదు.. స్టూడెంట్స్ కోడిపిల్లలు కాదు..



**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణలోని నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన గురుకుల పాఠశాలలను రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. తెలంగాణ భవన్లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు.

గురుకుల వ్యవస్థపై సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు అవగాహన లేదని ఆర్ఎస్పీ తీవ్రంగా విమర్శించారు. అందుకే 21 నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటేడ్ స్కూళ్లను నిర్మిస్తున్నామని చెబుతున్నార న్నారు. కేవలం రూ. 25 కోట్లతో 2560 మంది విద్యార్థులకు ఓకేచోట భవనాలు ఎలా నిర్మిస్తారు? స్కూళ్లేమైనా కోళ్ల ఫారాలు అనుకుంటున్నారా? విద్యార్థులను కోడిపిల్లలనుకుంటున్నారా? అసలు మీరెప్పుడైనా గురుకుల విద్యార్థుల వద్దకు వెళ్లారా? అంటూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నల వర్షం కురిపించారు.కేసీఆర్ ప్రభుత్వం సకల హంగులతో గురుకులాలను నిర్మించి అన్ని వర్గాల పిల్లలకు చదువుకొనే అవకాశం కల్పించిందని ఆర్ఎస్పీ గుర్తు చేశారు. ఒక్కో విద్యార్థికి ఏడాదికి రూ. 10 లక్షలు వెచ్చించిందని తెలిపారు. కానీ కేసీఆర్ను బద్నాం చేసేందుకు గురుకులాల్లో సామాజిక న్యాయం పాటించలేదని, 666 స్కూళ్లల్లో కనీస వసతులు కల్పించలేదని సీఎం రేవంత్ అబద్ధాలు ఆడుతున్నారని విమర్శించారు. ఆయనకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే 662 గురుకులాల్లో మరమ్మతులు, సౌకర్యాల కల్పనకు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కేసీఆర్ హయాంలో ఉన్నత చదువుల కోసం విద్యార్థులు విమానమెక్కితే.. ఇప్పుడేమో ముఖ్యమంత్రే 28 సార్లు స్పెషల్ ఫ్లైట్లలో ఢిల్లీకి చక్కర్లు కొడుతున్నారని ఎద్దేవా చేశారు. మంచి ఫ్యాకల్టీ కావాలని విద్యార్థులు అధికారులకు విజ్ఞప్తులు చేస్తున్న తరుణంలో 2000 మంది ఉపాధ్యాయులను రాత్రికిరాత్రే తొలగించారని గుర్తుచేశారు. నిజంగా ఈ ప్రభుత్వానికి విద్యారంగం అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే ఇంటిగ్రేటేడ్ స్కూళ్లపై అఖిలపక్షం నిర్వహించాలని, మేధావులు, నిపుణులతో చర్చించాలని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.

## సీఎం రేవంత్రెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు చేసిన జోగు రామన్న



**హైదరాబాద్-నవభూమి:** ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి రూ.2 లక్షల రుణమాఫీ విషయంలో అబద్ధాలు మాట్లాడుతూ రైతులను ఆందోళనకు గురి చేస్తున్నారని, ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటూ మాజీ మంత్రి జోగు రామన్న( పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్రెడ్డికి ఆయన మంగళవారం ఫిర్యాదు పత్రం అందజేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నుకోబడి, రాజ్యాగ పరమైన పదవిలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి రుణమాఫీ విషయంలో అబద్ధాలు ఆడుతున్నారని, రైతులను ఆందోళనకు గురి చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.బ్యాంకులకు వెళ్లి రూ.2 లక్షల రుణం తీసుకోండి.. తాము అధికారంలోకి రాగానే డిసెంబరు 9న మాఫీ చేస్తామని చెప్పిన సీఎం రేవంత్రెడ్డి తన మాట మార్చారన్నారు. సీఎం హెూదాలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి దేవుళ్లపై ఒట్టు పెట్టుకుని ఆగస్టు 15 వరకు పూర్తిగా రుణమాఫీ చేస్తామని ప్రమాణం చేశారని గుర్తు చేశారు. మొదట రూ.49 వేల కోట్లు మాఫీ చేస్తామని ప్రకటించారని, తర్వాత రూ.40 వేల కోట్లు, తిరిగి రూ.31 వేల కోట్లు అని చెప్పి బడ్జెట్లో రూ.26 వేల కోట్లు కేటాయించారని తెలిపారు.ఆగస్టు 15 నాటికి సీఎం రేవంత్రెడ్డి 22,22,067 మంది రైతులకు రూ.18 వేల కోట్ల రుణమాఫీ చేశామని ప్రకటించి ఇంకా రూ.19,77,933 మంది రైతులకు రూ.13,131 కోట్లు మాఫీ చేయాల్సి ఉందని ప్రకటిం చారన్నారు. సీఎం రేవంత్రెడ్డి సోమవారం ప్రధాని నరేంద్రమోదీకి రాసిన లేఖలో అక్టోబర్ 7, 2024 నాటికి రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ మూడు దశల్లో పూర్తిస్థాయిలో అమలు చేశామని ప్రకటించడం హస్యాస్పంగా ఉందన్నారు.

## కాత్యాయని రూపంలో దర్శనమిచ్చిన బాసర అమ్మవారు



**బాసర-నవభూమి:** నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆరో రోజైన మంగళవారం సరస్వతీ అమ్మవారు)కాత్యాయని( రూపంలో దర్శనం ఇచ్చారు. భక్తులు తమ చిన్నారులకు అక్షర శ్రీకారపూజలు జరిపించారు. అమ్మవారి దర్శనానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. రద్దీ అధికంగా ఉండడంతో దర్శనానికి గంటల తరబడి క్యూలైన్లలో భక్తులు వేచి ఉన్నారు. కాగా, బుధవారం మూలనక్షత్ర పూజలు నిర్వహించనున్నారు. మూల నక్షత్ర పూజలను పురస్కరించుకొని అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# భయం వద్దు.. నిశ్చింతగా ఉండండి..

## ప్రజలకు నష్టం జరగకుండా చూస్తా: మధుయాష్కీ



**హైదరాబాద్-నవభూమి:** మూసీ పరీవాహక ప్రాంత ప్రజలు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని, స్థానికులకు తాను అండగా ఉంటానని టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ భరోసా ఇచ్చారు. చైతన్యపురి డివిజన్ ఫణిగిరి కాలనీలోని సాయిబాబా ఆలయం వద్ద మూసీ పరీవాహక ప్రాంతవాసులతో మధుయాష్కీగౌడ్ సమావేశమయ్యారు. స్థానికులు మాట్లాడుతూ తాము ఇళ్లు కోల్పోతామేమోనని ఆందోళనను వ్యక్తం చేశారు. మధుయాష్కీ స్పందిస్తూ.. ఎవరూ భయపడవద్దని వారి చేతిలో చేయి వేసి ధైర్యం చెప్పారు. మూసీ ప్రక్షాళన, సుందరీకరణలో భాగంగా మూసీ నిర్వాసితుల విషయంలో ప్రభుత్వం అన్నివిధాలుగా ఆలోచిస్తుందన్నారు. మూసీ సుందరకరణ విషయంలో ప్రభుత్వం అన్ని విధాలుగా ఆలోచిస్తుందన్నారు. నగరం లోపల మూసీ వేరని, చైతన్యపురి, కొత్తపేట, నాగోల్ లాంటి శివారు ప్రాంతంలో వేరని పేర్కొన్నారు. చైతన్యపురి, కొత్తపేట, నాగోల్ ప్రాంతాలలో మూసీ చాలా విశాలంగా ఉందన్నారు. ఇళ్లు కోల్పోకుండా.. ఇళ్లులేని వైపు ఎక్కువగా భూసేకరణ చేసే విధంగా ప్రభుత్వంతో మాట్లాడుతానన్నారు.ప్రజల సందేహాల నివృత్తికి ఇక్కడి ప్రాంత వాసులను సీఎం రేవంత్రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వద్దకు తానే తీసుకెళ్లి మాట్లాడిస్తానని స్పష్టంచేశారు. ప్రజలతో చర్చించకుండా, ఎవరి ఇళ్లు అన్యాయంగా కూల్చరు అని ఆయన పేర్కొన్నారు. మాజీమంత్రి, ఎల్బీనగర్ ఎమ్మెల్యే, ఆయన అనుచరులు ఈ ప్రాంత చెరువులు, కుంటలు మింగేశారని మండిపడ్డారు. కబ్జాలపై సమగ్ర విచారణ జరిపి చర్యలు చేపడతామని హెచ్చరించారు. చెరువులను చెరబట్టిన అక్రమార్కులపై విచారణ జరిపించడం ఖాయమన్నారు.

# సాక్షి కథనంపై టీటీడీ కేసు.. అసలేం జరిగింది?



**హైదరాబాద్-నవభూమి:** తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్టను దెబ్బ తీసేలా కథనం ప్రచురించిన సాక్షి మీడియా సంస్థపై టీటీడీ ఫిర్యాదు చేసింది. ప్రాథమిక ఆధారాల్ని పరిశీలించిన పోలీసులు.. తిరుమల టూటౌన్ పోలీస్ స్టేషన్ లో కేసును నమోదు చేశారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా తిరుమలకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు టీటీడీ అధికారులతో రివ్యూ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పబ్లిష్ చేసిన వ్యాఖ్యలపై తిరుమల తిరుపతి దేవస్థానం తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేసింది. శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా తిరుమలకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు రావటం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన నిర్వహించిన సమీక్షలో భాగంగా.. "తిరుమల లడ్డూ కోసం వినియోగించిన నెయ్యిపై మన స్టాండ్ ఏంటో మీకు తెలుసు కదా. సీబీఐ ఆధ్వర్యంలో ఏర్పాటయ్యే సిట్ టీం విచారణకు వస్తే అంతా ఒకే మాట చెప్పాలి. ఆ మేరకు అందరికీ ట్రైనింగ్ ఇవ్వండి" అంటూ సమీక్షకు హాజరైన అధికారులకు చెప్పినట్లుగా 'నేను చూసుకుంటా' అన్న శీర్షికతో ప్రచురితమైన కథనంలో పేర్కొన్నారు. దీనిపై టీటీడీ తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేసింది. అందులో ఒక్క అంశం కూడా సత్యం కాదని.. అన్ని అసత్యాలేనని మండిపడింది. సాక్షి యాజమాన్యం ఉద్దేశపూర్వకంగానే కథనాన్ని ప్రచురించిందని.. నైతికంగా దానికి సంబంధించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటూ డిప్యూటీ ఈవో కంప్లైంట్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో సాక్షి యాజమాన్యం మీద బీఎన్ఎస్ సెక్షన్లు 353(2), 356, 196(1)(ఎ) కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

# ప్రజాస్వామ్యానికి పట్టం!

**(1వపేజీ తరువాయి)**అజెండా అని కాషాయ పార్టీ ముందుకెళ్లింది. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సుప్రీం కోర్టు సమర్థించింది. ఇది రాజ్యాంగబద్ధ మేనని, జమ్మూకశ్మీర్ ను రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించడమూ చెల్లుబాటవుతుం దని స్పష్టంచేసింది. అయితే, సాధ్యమైనంత త్వరగా జమ్మూకశ్మీర్కు రాష్ట్ర హెూదా పునరుద్ధరించాలని, సెప్టెంబరు 30 కల్లా అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. ఈ క్రమంలోనే ఎన్నికలను ఈసీ ప్రశాంతంగా నిర్వహించింది.

**370 రద్దు చుట్టే రాజకీయం..**

ఎన్నికలు ప్రకటించినప్పటి నుంచి జమ్మూ కశ్మీర్లో ఆర్టికల్ 370 రద్దు చుట్టే రాజకీయం కొనసాగింది. అక్కడి ప్రధాన రాజకీయ పక్షాలన్నీ ఈ ఎన్నికలను రెఫరెండంగా భావించాయి. తాము అధికారంలోకి వస్తే 370ని పునరుద్ధరణకు అసెంబ్లీలో తీర్మానం చేస్తామని నేషనల్ కాన్ఫరెన్స్ ప్రకటిస్తూ వచ్చింది. అయితే మిత్రపక్షంగా ఉన్న కాంగ్రెస్ మాత్రం ఈ విషయంలో ఎన్సీ వాదనకు దూరంగా ఉంది. ఇక రాష్ట్ర రాజకీయాల్లో చక్రం తిప్పిన పీడీపీ గళం ఈసారి పూర్తిగా మూగబోయింది. భాజపా మాత్రం త్వరలోనే రాష్ట్ర హెూదా కల్పిస్తామని హామీ ఇచ్చినప్పటికీ.. తాజా తీర్పుతో కేంద్రంపై జమ్మూకశ్మీర్ ప్రజలు తమ వ్యతిరేకతను వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.

**శాంతి భద్రతల్లో మార్పు..**ఆర్టికల్ 370 రద్దు తర్వాత అక్కడ శాంతిభద్రతలు అదుపులోకి తెచ్చేందుకు కేంద్రం ప్రయత్నాలు చేసింది. లెఫ్టినెంట్ గవర్నర్ పలు కీలక నిర్ణయాలతో ముందుకెళ్లారు. మరోవైపు ఉగ్రవాదులను అంతం చేయడమే లక్ష్యంగా భారత సైన్యం అనేక ఆపరేషన్లను చేపట్టింది. అంతేకాకుండా అక్కడ ఎన్నికలను బహిష్కరిస్తామని చెప్పే జమాతే ఇస్లాం వంటి వేర్పాటువాద సంస్థలు కూడా తమ గళాన్ని మార్చినట్లు కనిపిస్తోంది. తమకు తుపాకులు, రాళ్లలో విశ్వాసం లేదని భావించిన స్థానికులు ప్రజాస్వామ్యం వైపే మొగ్గుచూపినట్లు తెలుస్తోంది. కుల్గామ్, సోపోర్, షోపియాన్, శ్రీనగర్ వంటి ఉగ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో భారీ సంఖ్యలో ఓటర్లు పాల్గొనడం ఇందుకు నిదర్శనమని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

**కశ్మీర్లో అలా.. జమ్మూలో ఇలా..**కశ్మీర్లో ముస్లిం జనాభా ఎక్కువ కాగా.. జమ్మూలో హిందువుల ప్రాబల్యం ఎక్కువగా ఉంటుంది. అయితే, 2014లో జమ్మూ కశ్మీర్లో చివరిసారి ఎన్నికలు జరగ్గా అప్పుడు 87 సీట్లు మాత్రమే ఉన్నాయి. ఇటీవల చేపట్టిన నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణతో జమ్మూ ప్రాంతంలోని శాసనసభ స్థానాల సంఖ్య 37 నుంచి 43కి పెరిగింది. కశ్మీర్ ప్రాంత నియోజకవర్గాల సంఖ్య ఒకటి మాత్రమే పెరిగి 47కు చేరింది. తాజా ఎన్నికల్లో జమ్మూలో చతికిలపడిన కాంగ్రెస్.. కశ్మీర్లో మెరుగైన ఫలితాలు సాధించింది. జమ్మూ రీజియన్లో 29 స్థానాల్లో పోటీ చేసినప్పటికీ కేవలం ఒక్క చోట మాత్రమే కాంగ్రెస్ గెలుపొందింది. అటు భాజపా మాత్రం జమ్మూలో తన పట్టు కొనసాగించింది. మొత్తంగా మెజార్టీ మార్కును సాధించిన నేషనల్ కాన్ఫరెన్స్-కాంగ్రెస్ కూటమి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు సిద్ధమైంది.

**ఒమర్ అబ్దుల్లానే ముఖ్యమంత్రి**

**(1వపేజీ తరువాయి)** చేయడాన్ని ప్రస్తావిస్తూ) తాము అంగీకరించడం లేదని స్పష్టంగా చెప్పారు. ఒమర్ అబ్దుల్లానే తదుపరి ముఖ్యమంత్రిగా ఉంటారు. జమ్మూకశ్మీర్కు రాష్ట్ర హెూదాను పునరుద్ధరించేందుకు మా కూటమి నిరంతరం పోరాడుతుంది" అని ఫరూక్ అబ్దుల్లా వెల్లడించారు.

## సాక్షులతో సహా కోర్టుకు హాజరైన అక్కినేని నాగార్జున



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** అక్కినేని నాగచైతన్య, నటి సమంత విడాకుల విషయంలో మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా సినీ నటుడు నాగార్జున దాఖలు చేసిన పిటిషన్ను ఇటీవల విచారించిన నాంపల్లి కోర్టుఆయన (నాగార్జున) స్టేట్మెంట్ను రికార్డు చేయాలని ఆదేశించిన విషయం తెలిసిందే.

ఆ ప్రకారం నాంపల్లిలోని ప్రత్యేక కోర్టుకు నాగార్జున మంగళవారం హాజరై స్టేట్మెంట్ ఇచ్చారు. నాగార్జునతో పాటు సాక్షులు సుప్రియ, వెంకటేశ్వర్లు సైతం కోర్టుకు హాజరయ్యారు. మంత్రి కొండా సురేఖ వాస్తవ విరుద్ధమైన వ్యాఖ్యలు చేశారని, దీంతో తమ కుటుంబ పరువు ప్రతిష్టలకు భంగం వాటిల్లిందని ఆ పిటిషన్లో నాగార్జున పేర్కొన్నారు. ఆమెపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆ పిటిషన్లో కోరారు. తాజాగా.. కోర్టుకు ఇచ్చిన స్టేట్మెంట్లో.. 'మంత్రి కొండా సురేఖ తమ కుటుంబం పై అమర్యాద పూర్వక వ్యాఖ్యలు చేశారు. నా కుమారుడు నాగచైతన్య, సమంత విడాకులపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. మా కుటుంబానికి మంచి పేరు ప్రతిష్టలు ఉన్నాయి. మా కుటుంబ పరువు, మర్యాదలకు భంగం వాటిల్లింది. మంత్రి కొండా సురేఖపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి' అని నాగార్జున కోర్టుకు ఇచ్చిన స్టేట్మెంట్లో పేర్కొన్నారు. కాగా, కోర్టుకు నాగార్జునతో పాటు ఆయన భార్య అమల, కుమారుడు నాగచైతన్య కూడా వచ్చారు.

## హైదరాబాద్లో భారీ స్కాం

**(1వపేజీ తరువాయి)**బాధితులు తమ ఫిర్యాదుల్లో పేర్కొన్నారు. హైదరాబాదులోనే 20 వేల మంది బాధితులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

**స్కామ్ బయటపడ్ందిలా..**హైదరాబాద్లోని మణికొండకు చెందిన 37 ఏళ్ల సాఫ్ట్వేర్ ఉద్యోగి షమై పంచాక్షర్ సెప్టెంబర్ 23న పోలీసులను ఆశ్రయించాడు. అసోం రాష్ట్రం గౌహతికి చెందిన దీపాంకర్ బర్మన్కు చెందిన డీబీ స్టాక్ బ్రోకింగ్లో రూ.11 లక్షలు పెట్టుబడి పెట్టినట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు. లాభాలు తెస్తామని లాభాలు చూపించి అధిక మొత్తంలో డబ్బు తీసుకుని డీబీ బ్రోకింగ్ కంపెనీ తనను మోసం చేసిందని తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

**ప్రధాన నిందితుడు దీపాంకర్ బర్మన్**

2018లో కార్యకలాపాలు ప్రారంభించిన స్టాక్ బ్రోకింగ్, అధిక వడ్డీ రాబడితో పథకాలను అందించడం ద్వారా వేలాది మంది క్లయింట్లను ఆకర్షించింది. 120 % వడ్డీతో వార్షిక పథకం, 54%తో అర్ధ వార్షిక పథకం, 7% అందించే నెలవారీ పథకాలు వీరి సంస్థలో ఉన్నాయి. అయితే, జులై 2024 నుంచి తమకు చెల్లింపులు ఆగిపోయాయని పెట్టుబడిదారులు తెలిపారు. స్టాక్ బ్రోకింగ్ హైదరాబాద్లోని %ఖూఎదీ% కాలనీలో ఒక శాఖను కలిగి ఉంది. ఇక్కడ చాలా మంది ఈ పథకంలో పెట్టుబడి పెట్టారు. ఈ స్కామ్తో సంబంధం ఉన్న మరో వ్యక్తి జగదీష్పై కూడా ఆరోపణలు వస్తున్నాయి. ఉదాహరణకు, విశ్వజీత్ సింగ్.. డీబీ స్టాక్ బ్రోకింగ్ కంపెనీలో రూ. 36.8 లక్షలు పెట్టుబడి పెట్టాడు. వడ్డీ చెల్లింపుల్లో రూ.16.2 లక్షలు మాత్రమే ఇచ్చారు. అసలు చెల్లించలేదు. అదేవిధంగా, డిసెంబర్ 2022లో రూ. 88.5 లక్షలు పెట్టుబడి పెట్టిన గంటాడి హరీష్ పాక్షిక వడ్డీ చెల్లింపులను అందుకున్నాడు. అతని అసలు కూడా బాకీ ఉంది.పరారీలో..మోసానికి పాల్పడిన దీపాంకర్ బర్మాన్ తన కార్యాలయానికి తాళం వేసి 21 ఆగస్టు 2024న గౌహతి నుంచి పారిపోయాడు. అతను ఆస్ట్రేలియాలో తలదాచుకున్నట్లు సమాచారం.

## టాలీవుడ్ తీరుపై గుస్సా?

**(1వపేజీ తరువాయి)**ఇలా వివాదం కొనసాగుతున్న తరుణంలోనే అక్కినేని నాగార్జునపై కబ్జా కేసు నమోదైంది. నాగార్జు నుంచి డబ్బులు వసూలుచేయాలని, ఎన్ కన్వెన్షన్ నిర్మించినప్పటి నుంచి సంపాదించిన సొమ్మంతా వసూలు చేయాలని ఫిర్యాదు చేసిన వ్యక్తి కోరుతున్నారు. ఈ కేసు నాగార్జునపై నమోదైన తర్వాత పొన్నం ప్రభాకర్ మీడియా సమావేశం నిర్వహించారు. టాలీవుడ్ కు ఈ ఎపిసోడ్ మొత్తంలో సూక్ష్మం అర్థమైవుంటుందని భావిస్తున్నారు. తెలుగు పరిశ్రమకు చెందిన ప్రముఖులు చాలామంది గతంలో బీఆర్ఎస్ నేతలతో అంటకాగారని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. వారినుంచి వస్తున్న విమర్శలు టాలీవుడ్ నుంచి వస్తున్నట్లుగా కాకుండా నేరుగా బీఆర్ఎస్ నుంచి వస్తున్నట్లుగా కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. అందుకే ఈ వివాదాన్ని ఇంతటితో ముగించడానికి టాలీవుడ్కు ఓ 'స్పష్టత' ఇచ్చింది.

## ఈవిఎం టాంపరింగేనా!?

**(1వపేజీ తరువాయి)**ఉంటూ మూడు జిల్లాల్లోని ఈవీఎంలపై ఫిర్యాదు చేసినట్లు జైరాం రమేశ్ తెలిపారు.

హర్యానాలో ఫలితాలు పూర్తిగా అనూహ్యంగా, ఆశ్చర్యకరంగా ఉన్నాయని రమేష్ వ్యాఖ్యానించారు. హర్యానాలో క్షేత్రస్థాయి పరిస్థితికి ఇవి పూర్తి విరుద్ధంగా ఉన్నాయన్నారు. ఇది ప్రజాభీష్టాన్ని తారు మారు చేయడమేనని, ప్రజాస్వామ్య ప్రక్రియను నాశనం చేయడమే అని విమర్శించారు. ఉదయమే ఈసీ వెబ్ సైట్లో ఫలితాల సరళి అప్ డేట్ సరిగా జరగడం లేదంటూ జైరాం రమేశ్ ఫిర్యాదు చేసారు. దీనిపై ఈసీ కూడా కాంగ్రెస్ ఆరోపణలు బాధ్యతా రాహిత్యం అంటూ స్పందించింది. మరో కాంగ్రెస్ నేత పవన్ ఖేరా కూడా హర్యానా ఫలితాలు అనూహ్యంగా ఉన్నాయని, తమకు ఆమోదయోగ్యం కాదని తెలిపారు. ఈవీఎంలలో తేడాల గురించి హిసార్, మహేంద్రగఢ్, పానిపట్ నుండి తమకు చాలా ఫిర్యాదులు అందాయన్నారు. తమ అభ్యర్థులు రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదులు చేసారని, అయితే తాము ఈ ఫిర్యాదులన్నింటినీ ఈసీకి అందిస్తామని ప్రకటించారు.

## ఇండియా కూటమివైపు బిజూ జనతాదళ్ అడుగులు?

**(1వపేజీ తరువాయి)ఎగ్జిట్ పోల్స్ తరువాత..**బిజద అగ్రనేతలిప్పుడు రాహుల్ గాంధీని ప్రస్తుతిస్తున్నారు. దేశంలో కాంగ్రెస్ మళ్లీ పుంజుకుందంటున్నారు. హరియాణా, జమ్ముకశ్మీర్ ఎన్నికల తర్వాత వెలువడిన ఎగ్జిట్పోల్స్ విన్న బిజద నేతలు హర్షం వ్యక్తం చేయడం గమనార్హం. ఈ నేపథ్యంలో ఇండియా కూటమిలో ఈ ప్రాంతీయ పార్టీ చేరే అవకాశం ఉందని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

ప్రజలు విశ్వసిస్తున్నారు

ఇటీవల రాజ్యసభ బిజద ఎంపీ దేవాశిష్ సామంత్రాయ్ జగత్సింగ్పూర్లో చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. దేశ, రాష్ట్ర హితం, ప్రయోజనాలు ధ్యేయంగా బిజద కాంగ్రెస్తో చేతులు కలపడానికి సిద్ధమన్నారు. వెంటనే ఇది తన వ్యక్తిగత అభిప్రాయమన్నారు. ఆదివారం రాత్రి కటక్లో సామంత్రాయ్ విలేకర్లతో మాట్లాడుతూ రెండు రాష్ట్రాల ఎన్నికల తరువాత వెలువడిన ఎగ్జిట్పోల్స్ కాంగ్రెస్కు సానుకూలంగా ఉన్నాయన్నారు. త్వరలో ఝార్ఖండ్, మహారాష్ట్రల్లో జరగనున్న ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పైచేయి సాధిస్తుందని, రాహుల్కు దేశవ్యాప్తంగా ఆదరణ కనిపిస్తోందన్నారు.

**మారనున్న సమీకరణాలు**

బిజద ఉపాధ్యక్షుడు, విపక్ష ఉపనేత ప్రసన్న ఆచార్య ఆదివారం రాత్రి సంబల్పూర్లో విలేకర్లతో మాట్లాడుతూ రాహుల్కు ప్రజాదరణ పెరిగిందన్నారు. ఇండియా కూటమి బలం పుంజుకుంటోందని, సమీప భవిష్యత్లో రాజకీయ సమీకరణాలు మారనున్నాయని పేర్కొన్నారు. బిజద కాంగ్రెస్కు దగ్గరవుతోందా? అన్న ప్రశ్నకు సమాధానం దాటవేశారు.

**మరికొన్ని పార్టీలు చేతులు కలుపుతాయి**

దీనిపై పీసీసీ మాజీ అధ్యక్షుడు జయదేవ్ జెనా ఆదివారం రాత్రి భువనేశ్వర్లో విలేకర్లతో మాట్లాడుతూ రాహుల్ నాయకత్వంలో కాంగ్రెస్ బలోపేతమైందన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకున్న ప్రాంతీయ పార్టీలు సమీప భవిష్యత్తులో ఇండియా కూటమిలో చేరడం తథ్యమన్నారు. ఎక్కడ ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందన్నారు.

**భాజపాకు ఎలాంటి నష్టం లేదు**

భాజపా రాష్ట్రశాఖ ఉపాధ్యక్షుడు గోలక్ మహాపాత్ర్ సోమవారం భువనేశ్వర్లో విలేకర్లతో మాట్లాడుతూ ఇండియా కూటమిని అతుకుల బొంతగా అభివర్ణించారు. హరియాణా ఎన్నికలు ప్రాంతీయ సమస్యల ఆధారంగా జరిగాయన్నారు. రెండు రాష్ట్రాల ఫలితాలు దేశ రాజకీయాలను ప్రభావితం చేయలేవన్నారు. రాష్ట్రంలో బిజద నేతల మధ్య కుమ్ములాటలు కనిపిస్తున్నాయని, ఆదరణ కోల్పోయిన వారు తలో ప్రకటన చేస్తున్నారన్నారు.

## హరియాణా సీఎం.. 'నాయబ్' వైపే భాజపా మొగ్గు..!

**న్యూఢిల్లీ-నవభూమి:** హరియాణాలో ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తారుమారయ్యాయి. ఎన్నికల ఫలితాల్లో భాజపా దూసుకెళ్తోంది. ఇప్పటికే మ్యాజిక్ ఫిగర్ను దాటేసిన కాషాయ పార్టీ..ముఖ్యమంత్రి ఎవరనే అంశంపై కసరత్తు మెదలుపెట్టినట్లు తెలుస్తోంది. అయితే.. ఈ సారి కూడా నాయబ్ సింగ్ సైనీనే హరియాణా సీఎంగా కొనసాగనున్నట్లు సమాచారం. ఆయన వైపు మొగ్గు చూపుతున్నట్లు భాజపా వర్గాలు వెల్లడించాయి.


హరియాణాలో 90 అసెంబ్లీ స్థానాలుండగా.. ఇప్పటివరకు జరిగిన లెక్కింపుల్లో భాజపా మ్యాజిక్ ఫిగర్ను దాటేసింది. 49 చోట్ల కాషాయ పార్టీ విజయం సాధించగా.. 36 స్థానాలను మాత్రమే కాంగ్రెస్ గెలుచుకుంది. సీఎం నాయబ్ సింగ్ నేతృత్వంలో హరియాణాలో మరోసారి అధికారంలోకి వచ్చేందుకు భాజపా సిద్ధమైంది.

రాష్ట్రంలో విజయం సాధించినందుకు ప్రధాని మోదీ.. నాయబ్కు ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కాగా.. మాజీ సీఎం మనోహర్ లాల్ ఖట్టర్కు సైనీ అత్యంత సన్నిహితుడు. ఓబీసీ వర్గానికి చెందిన సైనీ 1996లో భాజపాలో తన ప్రస్థానాన్ని మొదలుపెట్టారు.


**భూమి అమ్మకం**

షాద్నగర్ సమీపంలో 110 ఎకరాల భూమి అమ్మకానికి కలదు. క్లియర్ టైటిల్. ఆసక్తి ఉన్న వారు వెంటనే సంప్రదించండి

9 2 4 6 2 1 3 4 9 3



## ఇగోను వదిలేయండి.. ప్రజల కోసం పని చేయండి.. కేజ్రీవాల్‌కు స్వాతి మలివాల్ అడ్వైజ్..!

**న్యూఢిల్లీ-నవభూమి:** ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఇగోను వదిలేయాలని ఎంపీ స్వాతి మలివాల్ సూచించారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఎలాంటి ప్రభావం చూపలేకపోయింది. ఒక్క స్థానంలోనూ గెలవలేకపోయింది. కింగ్ మేకర్ కావాలనే ఎన్నికల బరిలోకి దిగిన ఆ పార్టీకి ఘోర పరాభవం ఎదురైంది. చాలా స్థానాల్లో అభ్యర్థుల డిపాజిట్లు గల్లంతయ్యాయని సమాచారం. ఆ క్రమంలో ఆ పార్టీ రెబల్ ఎంపీ స్వాతి మలివాల్ ఆమ్ ఆద్మీ పార్టీకి చురకలంటించింది. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్ట్‌లో.. కేజ్రీవాల్‌పై విమర్శలు గుప్పించింది.



మాజీ సీఎం కాంగ్రెస్‌పై ప్రతీకారం తీర్చుకునేందుకు హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేశారని.. కానీ, తనపై బీజేపీ ఏజెంట్ అంటూ తప్పుడు ఆరోపణలు చేశారంటూ విమర్శించింది. నేడు ఆమ్ ఆద్మీ పార్టీ స్వయంగా ఇండియా కూటమికి ద్రోహం చేస్తూ కాంగ్రెస్ ఓట్లను కొల్లగొట్టిందని ఆరోపించారు. అవన్నీ పక్కనబెట్టి వినేశ్ ఫోగట్‌ను ఓడించేందుకు అభ్యర్థిని కూడా రంగంలోకి దించారన్నారు. సొంత రాష్ట్రంలో డిపాజిట్లు కూడా కాపాడుకోలేని పరిస్థితికి ఆప్ ఎందుకు చేరుకుదంటూ నిలదీశారు. కేజ్రీవాల్‌ను ఈగోను వదిలేసి.. ముసుగును తొలగించాలన్నారు. డ్రామాలు మాని.. ప్రజల కోసం పని చేయాలంటూ ట్వీట్ చేశారు.

## ఏపీలో నిజమయ్యాయి.. హర్యానాలో కేకే సర్వే అంచనాలు అట్టర్ ఫ్లాప్..!



**ఏపీ-నవభూమి:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను కచ్చితంగా అంచనా వేసిన కేకే సర్వే. హర్యానా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను అంచనా వేయడంలో మాత్రం పప్పులో కాలేసింది. హర్యానాలో ఆ సర్వే అంచనాలు అట్టర్ ఫ్లాప్ అయ్యాయి. ఏపీ ఎన్నికలపై కేకే సర్వే కచ్చితమైన అంచనాలను వెల్లడించింది. ఆ సర్వే చెప్పినట్లుగానే ఏపీలో కూటమికి 160 సీట్లు వచ్చాయి. కేకే సర్వే అంచనాలు నిజం కావడంతో కూటమి నేతలు అప్పట్లో అతనిని ఘనంగా సన్మానించారు. ఈ క్రమంలో హర్యానా ఎన్నికలపై కూడా కొండేటి కిరణ్‌కు చెందిన సర్వే సంస్థ సర్వే నిర్వహించింది. హర్యానాలో 65కుపైగా సీట్లు కాంగ్రెస్ పార్టీ గెలువబోతుందని కేకే సర్వే చెప్పింది. ఆంధ్రప్రదేశ్‌లో మాదిరిగానే హర్యానాలో కూడా కేకే చెప్పింది నిజమవుతుందని అంతా భావించారు. హర్యానా ఎన్నికల్లో బీజేపీ కనీస పోటీ కూడా ఇవ్వదని.. బీజేపీ టైటానిక్ షిప్‌లాంటిదని కేకే చెప్పారు. హర్యానాలో ప్రతి మూడు నియోజకవర్గాల్లో బీజేపీ రెండింట ఓడిపోతుందన్నారు.
అయితే ఫలితాలను బట్టిచూస్తే హర్యానాపై కేకే సర్వే అంచనాలు గాడి తప్పాయి. హర్యానా ప్రజల తీర్పును కేకే పసిగట్టలేకపోయారని తేలిపోయింది. ఆయన చెప్పిన దానికంటే విభిన్న ఫలితాలు ఆ రాష్ట్రంలో వచ్చాయి. హర్యానాలో బీజేపీ హ్యాట్రిక్ కొట్టిందనే చెప్పాలి. అక్కడ బీజేపీ మ్యాజిక్ ఫిగర్‌ను దాటింది. తొలుత కాంగ్రెస్ ఆధిక్యంలో ఉందని అన్ని ప్రసార మాధ్యమాల్లో వచ్చింది. కానీ రానురాను బీజేపీ అనూహ్యంగా పుంజుకుంది. 48 స్థానాల్లో బీజేపీ ఆధిక్యంలో ఉంటే 36 స్థానాలకే కాంగ్రెస్ పరిమితమైంది. ఆరు స్థానాల్లో ఇతరులు ఉన్నారు. ఇక్కడ ఆప్ ఖాతా కూడా తెరవలేకపోయింది.

## వైద్యురాలిపై హత్యాచార ఘటనలో కీలక పరిణామం.. 50 మంది సీనియర్ డాక్టర్ల మూకుమ్మడి రాజీనామా




**న్యూఢిల్లీ-నవభూమి:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కతాలోని ఆర్‌జీకార్ మెడికల్ వైద్య కళాశాలలో ట్రైనీ వైద్యురాలిపై హత్యాచారం ఘటనలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ ఘటనకు నిరసనగా జూనియర్ డాక్టర్లు గత కొన్ని రోజులుగా నిరసన తెలుపుతున్న విషయం తెలిసిందే. వీరి నిరసనలకు ఆర్‌జీకార్ ఆసుపత్రిలోని సీనియర్ వైద్యులు మద్దతు తెలిపారు. ఈ మేరకు దాదాపు 50 మంది సీనియర్ డాక్టర్లు ఇవాళ మూకుమ్మడిగా రాజీనామా చేశారు. కోల్‌కతాలోని ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీ, దవాఖానలో విధుల్లో ఉన్న వైద్యురాలిపై లైంగికదాడి, హత్య ఘటన పశ్చిమ బెంగాల్‌ను తీవ్రంగా కుదిపేసింది. ఆగస్టు 9న వెలుగుచూసిన ఈ ఘటనపై దేశవ్యాప్తంగా ఆందోళన వ్యక్తమైంది. ఈ ఘటనకు నిరసనగా జూనియర్ డాక్టర్లు దాదాపు నెల రోజులు విధులు బహిష్కరించి ఆందోళన చేసిన సంగతి తెలిసిందే. వీరి డిమాండ్లు పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ హామీ ఇవ్వడంతో ఇటీవల ఆందోళనను విరమించి విధుల్లో చేరారు.

## కేంద్ర ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌పై కాంగ్రెస్ నేత సంచలన ఆరోపణలు.. తోసిపుచ్చిన ఈసీ



**న్యూఢిల్లీ-నవభూమి:** హర్యానా అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు జరుగుతుండగా కేంద్ర ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌పై కాంగ్రెస్ నేత జైరామ్ రమేశ్ సంచలన ఆరోపణలు చేశారు. ఎన్నికల ఫలితాల ట్రెండ్స్‌ను ఈసీఐ వెబ్‌సైట్ తప్పుదారి పట్టిస్తోందని ఆయన ఆరోపించారు. అప్‌డేటెడ్ ట్రెండ్స్‌ను ఈసీ చాలా నెమ్మదిగా అప్‌లోడ్ చేస్తోందని విమర్శించారు.
'పాతబడిన, తప్పుదారి పట్టించే సమాచారాన్ని షేర్ చేయాలని అధికార యంత్రాంగంపై బీజేపీ ఒత్తిడి తెస్తోందా' అని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. తాము ఈసీకి మెమొరాండం సమర్పిస్తామని, ఫిర్యాదు చేస్తామని, మా ప్రశ్నలకు ఈసీ సమాధానం ఇస్తుందనే అనుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే 10-11 రౌండ్ల ఫలితాలు బయటకు వచ్చాయని, కానీ ఈసీ వెబ్‌సైట్ 4-5 రౌండ్ల ఫలితాలనే అప్‌లోడ్ చేసిందన్నారు. అయితే జైరామ్ రమేష్ ఆరోపణలను ఎన్నికల సంఘం తోసిపుచ్చింది. మీ ఆరోపణలు పూర్తిగా ఊహాజనితమని, బాధ్యతారహితంగా ఉన్నాయని పేర్కొంది. నిరాధార ఆరోపణలతో తప్పుదారి పట్టించవద్దని సమాధానమిచ్చింది.

## పుట్ట నుంచి చీమలు వచ్చినట్లుగా వస్తోన్న జిగేల్ రాణి బాధితులు

**విశాఖ-నవభూమి:** పేరు జాయ్ జెమిమా. వయసు 27ఏళ్లు. అందమే పెట్టుబడి.. సంపన్న వర్గాలే టార్గెట్.. ముగ్గులోకి దింపడానికో స్కెచ్చు. ఉన్నదంతా ఊడ్చేసి పరారవడమే బిజినెస్ ట్రిక్. మొన్న విశాఖలో బైటపడ్డ ఈ హానీ ట్రాప్ దందా.. స్థానికులని బెంబేలెత్తిస్తోంది. అంతేకాదు మేము ఆ జెమియా బాధితులమేనంటూ పలువురు స్టేషన్‌కు క్యూ కడుతుండటం పోలీసులను షాక్‌కు గురిచేస్తోంది. ఆ కిలాడీ అరెస్ట్ కావడంతోనే%ో% బాధితులు బయటకొస్తున్నారు. ఇక కేసును ఫుల్ సీరియస్‌గా తీసుకున్న పోలీసులు ముమ్మర దర్యాప్తు చేస్తున్నారు. హైదరాబాద్ కేంద్రంగానే ఈ హనీట్రాప్ ముఠా నెట్‌వర్క్ నడిపిస్తున్నట్లు గుర్తించారు. డిజిటల్ మార్కెటింగ్ చేస్తున్నానంటూ డబ్బున్న యువకులను పరిచయం చేసుకుని ట్రాప్ చేస్తున్నట్లు తెలిపారు. మాయలేడీ వేధింపులు తట్టుకోలేక ఒడిశా పారిపోయానంటూ ఓ బాధితుడు ఆశ్రయించడంతో పోలీసులే బిత్తరపోతున్నారు. బెదిరించిన ప్రతీసారి లక్షల్లో సమర్పించుకున్నానని చెప్పడంతో ఆమె ఆన్‌లైన్ లావాదేవీలపై నిఘా పెట్టారు. నగదు లావాదేవీలపైనా ఆరా తీస్తున్నారు. హైదరాబాద్‌లోని పలువురు యువకులను కూడా ట్రాప్ చేసినట్లు గుర్తించారు.

# కశ్మీర్ కాబోయే సీఎం ఆయనే.. తాత, తండ్రి కూడా సీఎంలే..




**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370 రద్దు తర్వాత జరిగిన తొలి ఎన్నికల్లో జమ్ముకశ్మీర్ లో హంగ్ ఏర్పడుతుందని అందరూ అనుకుంటే ఓటర్లు మాత్రం స్పష్టమైన మెజారిటీ ఇచ్చారు. నేషనల్ కాన్ఫరెన్స్-కాంగ్రెస్ పార్టీల కూటమికి ఆధిక్యం కట్టబెట్టారు. దీంతోనే కాబోయే ముఖ్యమంత్రి ఎవరో తేలిపోయింది. ఇక్కడ ట్విస్ట్ ఏమంటే.. ఆయన తండ్రి, తాత కూడా ఒకప్పుడు సీఎంలే. కశ్మీర్ తో వారి కుటుంబానికి విడదీయరాని సంబంధం ఉంది. తాత మూడుసార్లు.. తండ్రి మూడుసార్లు హర్యానాలో బీజేపీ చరిత్ర తిరగరాసినట్లే కశ్మీర్ లో అబ్దుల్లాల కుటుంబాలది పెద్ద చరిత్రే. రాజా హరిసింగ్ హయాంలోనే 1948లో కశ్మీర్ సీఎంగా నియమితులయ్యారు షేక్ అబ్దుల్లా. 1975, 1977లోనూ ఆయన ముఖ్యమంత్రి పీఠంపై కూర్చున్నారు. షేక్ అబ్దుల్లా కుమారుడు ఫరూక్ అబ్దుల్లా కూడా మూడుసార్లు సీఎంగా చేశారు. తండ్రి మరణంతో 1983లో తొలిసారి, 1987లో రెండోసారి, 1996లో మూడోసారి బాధ్యతలు చేపట్టారు. ఇక ఫరూక్ కుమారుడు ఒమర్ అబ్దుల్లా 2009 నుంచి ఆరేళ్ల పాటు సీఎంగా వ్యవహరించారు. వారసుడు రెండోసారి కశ్మీర్ లో 76 ఏళ్లలో దాదాపు 19 ఏళ్లు అబ్దుల్లాలే సీఎంలు. దీన్నిబట్టే కశ్మీర్ పై వారి ముద్రను తెలుసుకోవచ్చు. కాగా, ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమంటే.. వీరంతా లద్దాఖ్ కలిసి ఉన్న ఉమ్మడి జమ్మూ కశ్మీర్ కు సీఎంలుగా పనిచేశారు. ఇప్పుడు జమ్ము-కశ్మీర్ మాత్రమే ఉంది. లద్దాఖ్ అసెంబ్లీ లేని కేంద్ర పాలిత ప్రాంతంగా మిగిలింది. కశ్మీర్ అసెంబ్లీని కలిగి ఉంది. తాజా ఎన్నికల్లో స్పష్టమైన మెజారిటీ సాధించడంతో నేషనల్ కాన్ఫరెన్స్ నాయకుడు ఒమర్ అబ్దుల్లా రెండో సారి సీఎం కానున్నారు. ఇదే విషయాన్ని ఆయన తండ్రి, జమ్మూ కశ్మీర్ మాజీ సీఎం ఫరూక్ అబ్దుల్లా కూడా స్పష్టం చేశారు. అంటే.. స్వాతంత్ర్యం అనంతరం కశ్మీర్ రెండో సీఎం షేక్ అబ్దుల్లా కాగా.. విభజిత కశ్మీర్ తొలి సీఎం ఒమర్ అబ్దుల్లా అన్నమాట. పీడీపీ ఆశలు గల్లంతు కశ్మీర్ లో నేషనల్ కాన్ఫరెన్స్ తో పొత్తు పెట్టుకుని కాంగ్రెస్ మంచి పని చేసింది. మరోవైపు మాజీ సీఎం మెహబూబా ముఫ్తీ సారథ్యంలోని పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ ఘోర పరాజయం పాలైంది. వాస్తవానికి కశ్మీర్ లో హంగ్ వస్తుందనే అంచనాతో ఫరూఖ్ అబ్దుల్లా మెహబూబా పార్టీ సాయం తీసుకుందామని భావించారు. అయితే, ఆ అవసరం ఏర్పడలేదు.

## తాజ్ మహల్‌ను సందర్శించిన మాల్దీవుల అధ్యక్షుడు... భారతీయులకు రిక్వెస్ట్!



**న్యూఢిల్లీ-నవభూమి:** నాలుగు రోజుల ద్వైపాక్షిక పర్యటన నిమిత్తం భారత పర్యటనకు వచ్చిన మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు తన సతీమణితో కలిసి తాజ్ మహల్ ను సందర్శించారు. ఈ సందర్భంగా తాజ్ మహల్ ముందు ఫోటోలు తీసుకుంటూ సందడి చేశారు. ఈ సందర్భంగా భారతీయుల ఓ ప్రత్యేక రిక్వెస్ట్ చేశారు ముయిజ్జు. అవును... ప్రస్తుతం భారత పర్యటనలో ఉన్న మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు.. సతీసమేతంగా తాజ్ మహల్ ను సందర్శించారు. ఈ సమయంలో ప్రత్యేక విమానంలో ఆగ్రా చేరుకొన్న వారికి ఉత్తరప్రదేశ్ మంత్రి యోగేంద్ర ఉధ్యాయ్ స్వగతం పలికారు. ఈ సందర్భంగా ప్రేమకు చిహ్నంగా భావించే పాలరాతి సౌధం తాజ్ మహల్ వద్ద మ్యుయిజ్జు దంపతులు ఫోటోలు దిగారు. సతీసమేతంగా తాజ్ మహల్ ను సందర్శించే సమయంలో ప్రజలకు రెండు గంటల పాటు లోపలికి వెళ్లకుండా అనుమతి ఉండదని ఆగ్రా ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా ప్రకటించింది. కాగా భారత్ కు వచ్చిన ముయిజ్జు సోమవారం ప్రధాని మోడీతో భేటీ అయిన సంగతి తెలిసిందే. ఈ సమావేశంలో ద్వైపాక్షిక సంబంధాలపై సమాలోచనలు జరిపారు. ఈ సందర్భంగా స్పందించిన మోడీ.. భారత్ - మాల్దీవుల బంధం శతాబ్దాల నాటిదని పేర్కొన్నారు. ప్రతీ సంక్షోభంలోనూ ఆ దేశానికి భారత్ ఆపన్న హస్తం అందిస్తుందని గుర్తుచేసారు. ఈ సందర్భంగా మాల్దీవులకు 40 కోట్ల డాలర్ల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. ఈ క్రమంలో... భారత్ సహకారంతో మాల్దీవుల్లోని హనిమధూ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ లో కొత్తగా నిర్మించిన రన్ వేను ముయిజ్జు, మోడీ సంయుక్తంగా వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా తమ దేశంలో పర్యటించాలని మోడీని కోరారు ముయిజ్జు. ఈ సందర్భంగా స్పందించిన ముయిజ్జు... తనకు ఆహ్వానం అందించినందుకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మూకు, తనకు ఘనస్వాగతం పలికినందుకు మోడీకి, భారత ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో భారతీయులు మాల్దీవులకు మరింత వస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు! మాల్దీవుల టూరిజంలో భారతీయుల పాత్ర కీలకమని గుర్తుచేసుకున్నారు.

## ఏడేళ్ల క్రితం 104 ఉపగ్రహాలు ప్రయోగించిన పీఎస్ఎల్వీ.. మళ్లీ భూవాతావరణంలోకి రీ ఎంట్రీ




**బెంగుళూరు: -నవభూమి:** ఏడేళ్ల క్రితం ఇస్రో చరిత్ర సృష్టించిన విషయం తెలిసిందే. పీఎస్ఎల్వీ-37 రాకెట్ ద్వారా నింగిలోకి 104 ఉపగ్రహాలను పంపారు. ఇప్పుడు ఆ రాకెట్ మళ్లీ భూ వాతావరణంలోకి సురక్షితంగా వచ్చేనట్లు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ తెలిపింది. 2017 ఫిబ్రవరి 15వ తేదీన పీఎస్ఎల్వీ-సీ37ను లాంచ్ చేశారు. దాంట్లో కార్టోశాట్-2డీని ప్రధాన పేలోడ్‌గా తీసుకెళ్లారు. 103 శాటిలైట్లను కో-ప్యాసింజెర్స్‌గా తీసుకెళ్లారు. 104 ఉపగ్రహాలను ఒకేసారి నింగిలోకి పంపి ఆ పరీక్ష ద్వారా ఇస్రో చరిత్ర సృష్టించింది.
శాటిలైట్లను నిర్దేశిత కక్ష్యలో విడిచిపెట్టిన తర్వాత.. ఆ రాకెట్‌కు చెందిన అప్పర్ స్టేజ్ పీఎస్4 కూడా కక్ష్యలోనే ఉండిపోయింది. ఆ స్పేస్ విడిభాగాన్ని ఎప్పటికప్పుడు ట్రాక్ చేశారు. ప్రస్తుత ఆర్బిటాల్ ఆల్టిట్యూడ్ తగ్గిపోయింది. భూ వాతావరణంలో ఉన్న ఆయస్కాంత శక్తి క్షీణించింది. అక్టోబర్ ఆరో తేదీన పీఎస్ఎల్వీ రాకెట్ రీ ఎంట్రీ ఇచ్చినట్లు ఇస్రో అధికారులు చెప్పారు. ఉత్తర అట్లాంటిక్ సముద్రంలో ఆ రాకెట్ కూలినట్లు భావిస్తున్నారు. అంతర్జాతీయ డెబ్రిస్ మిటిగేషన్ సూత్రాల ప్రకారం రాకెట్ భూ వాతావరణంలోకి రీ ఎంట్రీ అయినట్లు ఇస్రో ప్రకటనలో తెలిపింది.

## నస్రల్లా వారసుడిని అంతం చేశాం: నెతన్యాహు

**లెబనాన్-నవభూమి:** ఇజ్రాయెల్ చేతిలో హెజ్‌బొల్లాకు మరో భారీదెబ్బ..! ఆ గ్రూప్ అధిపతి హసన్ నస్రల్లా ను మట్టుబెట్టిన వారం రోజుల్లోనే అతడి వారసుడిగా భావిస్తోన్న హషీమ్ సఫీద్దీన్‌ను ఇజ్రాయెల్ అంతమొందించినట్లు తెలుస్తోంది.
లెబనాన్‌లోని దాహియాలో ఓ బంకర్‌లో సీనియర్ హెజ్‌బొల్లా నేతలతో హషీమ్ సమావేశం నిర్వహించనున్నారన్న పక్కా సమాచారంతో ఇజ్రాయెల్ ఇటీవల దాడులు చేపట్టింది. ఈ దాడుల్లోనే ఆయన మరణించి ఉండొచ్చని అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. సఫీద్దీన్ మరణవార్తను తాజాగా ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ధ్రువీకరించారు. యుద్ధం ముగియాలంటే హెజ్‌బొల్లాను దేశం నుంచి తరిమికొట్టాలని లెబనాన్‌కు సూచించారు. లేనిపక్షంలో.. గాజా మాదిరి విధ్వంసాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.
హషీమ్ సఫీద్దీన్.. ప్రస్తుతం హెజ్‌బొల్లా కార్యనిర్వాహక మండలి అధిపతిగా, జిహాద్ కౌన్సిల్‌లో సభ్యుడిగా ఉన్నారు. నస్రల్లాకు దగ్గరి బంధువు కూడా. 2017లో హషీమ్‌ను అమెరికా ఉగ్రవాదిగా ప్రకటించింది. నస్రల్లా మరణం తర్వాత హెజ్‌బొల్లా పగ్గాలు ఆయనకే అందనున్నాయన్న వార్తలు వచ్చాయి. ఇదిలా ఉండగా.. బీరుట్‌లోని దాహియా ప్రాంతంలో సెప్టెంబరు చివరివారంలో ఇజ్రాయెల్ నిర్వహించిన వైమానిక దాడుల్లో నస్రల్లా మృతి చెందిన విషయం తెలిసిందే. ఇదే ప్రాంతంలో సఫీద్దీన్‌నూ మట్టుబెట్టింది.

## అమెరికా ముంగిట 'మిల్టన్' ముప్పు!

**ఫ్లోరిడా-నవభూమి:** తీవ్ర తుపాను హెలినా భీభత్సం నుంచి బయట పడకముందే అమెరికా ముంగిట మరో ముప్పు ముంచుకొచ్చింది. హరికేన్ 'మిల్టన్' ప్రభావంతో ఫ్లోరిడా వణుకుతోంది.
గంటకు 290 కిలోమీటర్ల వేగంతో ప్రచండ గాలులు వీస్తున్నాయి. టంపా బే ప్రాంతంలో బుధవారం ఇది తీరాన్ని తాకనున్నట్లు అంచనా వేస్తున్నారు. దీనిని ఇప్పటికే కేటగిరి 5గా ప్రకటించిన అధికారులు.. సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని పౌరులకు సూచించారు.

**బైడెన్ హెచ్చరికలు**

'హరికేన్ మిల్టన్' ప్రభావంతో ఇప్పటికే గంటకు 290 కిలోమీటర్ల వేగంతో ప్రచండ గాలులు వీస్తున్నాయి. దీనిపై అధ్యక్షుడు జో బైడెన్ స్పందించారు. వందేళ్లలో అమెరికా ఎదుర్కొన్న అత్యంత ప్రమాదకర తుపానులలో ఇదీ ఒకటి కావొచ్చని భావిస్తున్నామన్నారు. ఇది జీవన్మరణ సమస్య అని, తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ఉన్నవారు వెంటనే సురక్షిత ప్రదేశాలకు తరలివెళ్లాలని ఆయన సూచించారు.



## జమ్మూకశ్మీర్‌లో బీజేపీ చీఫ్ రవీందర్ రైనా ఓటమి !



**జమ్మూ: నవభూమి:** జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్ కూటమి దూసుకెళ్తోంది. ఎన్సీ 43, కాంగ్రెస్ ఆరు స్థానాల్లో లీడింగ్‌లో ఉన్నది. ప్రస్తుతం ఆ రాష్ట్రంలో బీజేపీ 28 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. ఇక కమలం పార్టీ తరపున రాష్ట్ర అధ్యక్షుడు రవీందర్ రైనా.. నౌషేరా నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. తాజా సమాచారం ప్రకారం ఆయన ఓటమి దాదాపు ఖరారైంది. 9 రౌండ్లు పూర్తి అయ్యే వరకు ఎన్సీ అభ్యర్థి సురిందర్ కుమార్ లీడింగ్‌లో ఉన్నారు. ఆయన 2797 ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు. మొత్తం 10 రౌండ్ల ఓట్ల లెక్కింపు జరగనున్నది. అయితే సురిందర్‌కు ఇప్పటికే 33180 ఓట్లు పోలయ్యాయి. ఇక రవీందర్‌కు 24429 ఓట్లు పోలయ్యాయి. తాజా సమాచారం ప్రకారం 8751 ఓట్ల ఆధిక్యంలో ఎన్సీ నేత సురిందర్ కొనసాగుతున్నారు.

## ఇన్‌స్టాగ్రామ్ సేవల్లో అంతరాయం




**న్యూఢిల్లీ-నవభూమి:** మెటా ఆధీనంలోని ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఇన్‌స్టాగ్రామ్ సేవల్లో అంతరాయం ఏర్పడింది. సాంకేతిక సమస్యల కారణంగా భారత్ లో చాలా మంది వినియోగదారులు ఇన్‌స్టా సేవల్లో సమస్యలు ఎదుర్కొన్నారు. మంగళవారం ఉదయం 11:15 గంటల సమయంలో లాగిన్, సర్వర్ కనెక్షన్ వంటి సమస్యలు తలెత్తాయి.
డౌన్ డిటెక్టర్ వెబ్‌సైట్ ప్రకారం.. 64 శాతం కంటే ఎక్కువ మంది యూజర్లు యాప్‌లోకి లాగిన్ అవ్వడంలో సమస్యలు ఎదుర్కోగా.. 24 శాతం మంది సర్వర్ కనెక్షన్ ప్రాబ్లమ్‌ను నివేదించారు. తమకు కలిగిన అంతరాయాన్ని పలువురు యూజర్లు ఎక్స్ ద్వారా పంచుకున్నారు. కొందరికి స్క్రీన్‌పై 'సమ్ థింగ్ వెంట్ రాంగ్' వంటి మెసేజ్‌లు దర్శనమిచ్చాయి. దీంతో యూజర్లు అయోమయానికి గురయ్యారు.

## జమ్మూ కశ్మీర్‌లో మెహబూబా ముఫ్తీ కూతురు ఓటమి.. ప్రజల తీర్పును అంగీకరిస్తున్నా అంటూ ట్వీట్



**న్యూఢిల్లీ-నవభూమి:** జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయి. శ్రీగుఫ్వారా బిజ్‌బెహరా నియోజకవర్గం నుంచి పోటీ చేసిన పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి, జమ్మూ కశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీ కూతురు ఇల్తిజా ముఫ్తీ ఓటమి పాలయ్యారు. నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ అభ్యర్థి బషీర్ అహ్మద్ చేతిలో ఓటమి చవిచూశారు. ఈ మేరకు తన ఓటమిని ఇల్తిజా అంగీకరించారు. ప్రజా తీర్పును గౌరవిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ పెట్టారు. తన గెలుపు కోసం కష్టపడిన పీడీపీ కార్యకర్తలకు ఈ సందర్భంగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కాగా, జమ్మూ కశ్మీర్‌లో కాంగ్రెస్ కూటమి హవా కొనసాగిస్తోంది. మ్యాజిక్ ఫిగర్‌ను దాటి అత్యధిక స్థానాల్లో ముందంజలో ఉంది. మొత్తం 90 స్థానాలకు గానూ నేషనల్ కాన్ఫరెన్స్ కాంగ్రెస్ కూటమి 52 స్థానాలతో ఆధిక్యంలో దూసుకెళ్తోంది. బీజేపీ 26 స్థానాల్లో ముందంజలో ఉంది. పీడీపీ నాలుగు స్థానాల్లో, ఇతరులు ఎనిమిది స్థానాల్లో ముందంజలో ఉన్నారు.


**2 అంతస్థుల భవంతి అమ్మకం**

హైదరాబాద్ మన్సూరాబాద్‌లో రెండు అంతస్థుల భవనం అమ్మకానికి కలదు. ప్రస్తుతం 30వేల రూపాయల అద్దె ప్రతినెలా వస్తుంది. వాస్తుప్రకారం నిర్మాణం. ఈస్ట్ ఫేస్. ఆసక్తి ఉన్న వారు దిగువ సెల్ నెంబర్‌లో సంప్రదించండి.9246213493

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in



## జమ్మూకశ్మీర్‌లో ఖాతా తెరిచిన ఆమ్ ఆద్మీ పార్టీ



**న్యూఢిల్లీ-నవభూమి:** జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో 'ఆమ్ ఆద్మీ పార్టీ' గెలుపు ఖాతా తెరిచింది. దోడా అసెంబ్లీ నియోజకవర్గంలో 'ఆప్' అభ్యర్థి మేహరాజ్ మాలిక్ గెలుపొందారు. తన సమీప బీజేపీ ప్రత్యర్థి గజయ్ సింగ్ రాణాపై ఆయన 4,770 ఓట్ల ఆధిక్యంతో గెలిచారు. మాలిక్ గెలుపుతో పంజాబ్, గుజరాత్ తర్వాత మరో రాష్ట్రంలో 'ఆప్' ఖాతా తెరిచినట్టు అయింది.

దోడా నియోజవర్గంలో గెలుపొందిన ఆప్ ఆద్మీ పార్టీ అభ్యర్థి మేహరాన్ మాలిక్‌కు ఆ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ అభినందనలు తెలిపారు. బీజేపీపై మీరు చేసిన పోరాటం, గెలిచిన తీరు అభినందనీయని అన్నారు. ఈ గెలుపుతో ఐదో రాష్ట్రంలో ఆప్ అడుగుపెట్టిందని, ఇందుకు పార్టీ నేతలు, కార్యకర్తలందరినీ అభినందిస్తున్నానని ట్వీట్ చేశారు.

మరోవైపు, హర్యానా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు 'ఆప్'ను నిరాశపరచారు. మధ్యాహ్నం 2 గంటల వరకూ వెలువడిన ఫలితాల్లో 'ఆప్' ఇంకా ఖాతా తెరువలేదు. మరికొద్ది రోజుల్లో మహారాష్ట్ర, జార?ండ్ ఎన్నికలతో పాటు ఫిబ్రవరిలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఉండటంతో 'ఆప్'కు హర్యానా, జమ్మూకశ్మీర్ ఫలితాలు కీలకంగా మారాయి.



## కాలు జారినా వెనక్కు తీసుకోవచ్చు కానీ, నోరు జారితే తీసుకోలేము


సినీ పరిశ్రమకు చెందిన అక్కినేని నాగార్జున కుటుంబంపై మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదం అయ్యాయి. దీంతో సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖులు ఒక్క తాటిపైకి వచ్చి మంత్రి సురేఖ వ్యాఖ్యలపై విరుచుకుపడ్డారు. కారణమేమైనా సురేఖ అన్న మాటలు తీవ్ర అభ్యంతరకరంగా ఉన్నాయి. రాజకీయాల్లో అసహనం ఏర్పడి హద్దులు చెరిగిపోతున్నాయి. ఇందుకు సోషల్ మీడియా వేదిక అవుతోంది. ఉమ్మడి మెదక్ జిల్లాలోని దుబ్బాక నియోజకవర్గంలో జరిగిన ఒక కార్యక్రమంలో మంత్రి సురేఖ మెడలో బీజేపీ ఎంపీ రఘునందనరావు నూలు దండ వేశారు.

మామూలుగా మన సంప్రదాయం ప్రకారం పరాయి స్త్రీల మెడలో పూల దండలు వేయరు. ఆ రోజు అనుకోకుండా రఘునందనరావు మంత్రి మెడలో నూలు దండ వేశారు. అప్పుడు మంత్రి సురేఖ కూడా దాన్ని మూమూలుగానే తీసుకున్నారు. ఆ తర్వాత సోషల్ మీడియాలో సురేఖను ఉద్దేశించి అసభ్యకరంగా ప్రచారం మొదలయింది. మంత్రి వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారు. దీంతో సురేఖ మనస్తాపం చెంది విలేకరుల సమావేశంలో విలపించారు. తనను బాధించేలా ట్రోలింగ్ జరగడం వెనుక మాజీ మంత్రి కేటీఆర్ ఉన్నారని సురేఖ ఆరోపించారు. ఈ వ్యవహారం అంతటితో ముగిసిందని అందరూ అనుకున్నారు. అయితే మనసుకు కష్టమనిపించిన సురేఖ అంతటితో ఆగకుండా కేటీఆర్‌పై దాడిని పెంచారు. కేవలం కేటీఆర్‌ను టార్గెట్ చేసుకొని ఉంటే వేరే విధంగా ఉండేది. ఆమె అలా చేయకుండా కేటీఆర్ తన స్వార్థంతో సినీ ప్రముఖుల జీవితాలతో ఆడుకున్నారని, ప్రముఖ హీరోయిన్ సమంత విడాకులు తీసుకోవలసి రావడానికి కేటీఆర్ కారణం అంటూ అక్కినేని నాగార్జున కుటుంబాన్ని కూడా వివాదంలోకి లాగారు. దీంతో సినిమా పరిశ్రమ మండిపడింది. మంత్రి సురేఖ కూడా తన వ్యాఖ్యలను ఉపసంహరించుకున్నారు. కాలు జారినా వెనక్కు తీసుకోవచ్చు కానీ, నోరు జారితే తీసుకోలేము అంటారు. ఇక్కడ కూడా అదే జరిగింది. సురేఖ-కేటీఆర్‌కు మాత్రమే పరిమితం కావాల్సిన వివాదం... మంత్రి మాటలతో సినీ పరిశ్రమను ఏకం చేసింది. సోషల్ మీడియా ద్వారా కేటీఆర్ తన వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారని చెప్పుకోవాల్సిన సురేఖ, అదుపు కోల్పోయి... కేటీఆర్‌ను టార్గెట్ చేసుకున్నానన్న భ్రమలో నాగార్జున కుటుంబాన్ని టార్గెట్ చేసుకున్నారు. దాంతో సురేఖకు రాజకీయంగా లాభం జరగకపోగా... ఆమెకూ, కాంగ్రెస్ పార్టీకీ నష్టం జరిగింది. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ చొరవ తీసుకొని ఈ వివాదానికి ఇంతటితో ముగింపు పలకాలని విజ్ఞప్తి చేసినా సినీ ప్రముఖులు శాంతించలేదు. ఫలితంగా వ్యవహారం కాంగ్రెస్ మెడకు చుట్టుకుంది. మాజీ మంత్రి కేటీఆర్‌కు కొంతమంది సినీ హీరోయిన్లతో అనైతిక సంబంధాలు ఉన్నాయని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా ఆరోపించేవారు. అయితే, ఇప్పటిలా మాట్లాడకుండా జాగ్రత్తపడ్డారు. సినిమా పరిశ్రమకు చెందిన వారికి, ముఖ్యంగా హీరోయిన్లకు ఎంత గ్లామర్ ఉన్నా, వారిని చులకనగా చూసిన సందర్భాలు కూడా ఎన్నో. హీరోయిన్లపై చిన్నచూపు ఎప్పటి నుంచో ఉంది. మంత్రి సురేఖ అనవసరంగా హీరోయిన్ సమంత పేరు ప్రస్తావించడమే కాకుండా... తాను తన కళ్లతో చూసినట్టుగా, చెవులతో విన్నట్టుగా ఏదేదో మాట్లాడారు. కండరాల వ్యాధితో బాధపడిన సమంత పట్ల ప్రజల్లో సానుభూతి ఏర్పడింది. నాగ చైతన్యతో ఆమె విడాకులు తీసుకోవడాన్ని కూడా అభిమానులు జీర్ణించుకోలేకపోయారు. నాగ చైతన్యకు ఈ మధ్యనే మరో హీరోయిన్ శోభిత ధూళిపాళ్లతో నిశ్చితార్థం అయింది. ఈ నేపథ్యంలో మంత్రి సురేఖ చేసిన విమర్శలు శృతిమించి గురితప్పాయి.వ్యక్తిగత గోప్యత అనేది ప్రాథమిక హక్కు. ఎవరి వ్యక్తిగత జీవితం వారిదే. మంచి చెడులకు కూడా వారే బాధ్యత వహించవలసి ఉంటుంది. ఇందులో ఇతరుల ప్రమేయానికి తావు ఉండదు. ఉండకూడదు. బీజేపీ ఎంపీ తన మెడలో నూలు దండ వేయడంపై జుగుప్సాకరంగా ట్రోలింగ్ చేయడాన్ని మంత్రి సురేఖ జీర్ణించుకోలేకపోవడంలో న్యాయం ఉంది. అయితే... ఒక మహిళ అయి ఉండి కూడా మరో మహిళను అనవసర వివాదంలోకి లాగి ఆమె తప్పు చేశారు. విలేకరుల సమావేశంలో తొలుత కన్నీరు పెట్టుకున్నప్పుడు ప్రజల్లో ఆమె పట్ల కూడా సానుభూతి ఏర్పడింది. తనను ట్రోలింగ్ చేసిన సోషల్ మీడియా వ్యక్తుల వెనుక కేటీఆర్ ఉన్నారన్నది ఆమె అభిప్రాయం. అందుకే తాను విలపించినా కేటీఆర్ పట్టించుకోలేదని, తన అనుచరులుగా ఉన్న సోషల్ మీడియా కార్యకర్తలను మరింతగా ప్రోత్సహించారన్నది సురేఖ వాదన. ఆమె ఇంతవరకే పరిమితమై ఉంటే ఏ గొడవా ఉండేది కాదు. అనవసర విషయాలు ప్రస్తావించడంతో కేటీఆర్ పక్కకు పోయారు. సురేఖ ప్రయత్నం బూమరాంగ్ అయింది. విమర్శలు, ఆరోపణలు గురితప్పడంతో కేటీఆర్ సేఫ్ అయ్యారు. సురేఖ ఆత్మరక్షణలో పడిపోయారు. ఆలోచన లేకుండా ఆవేశం మాత్రమే ఉంటే ఇలాంటి అనర్థాలే జరుగుతాయి. సురేఖను మంత్రివర్గం నుంచి తప్పిస్తారంటూ ప్రచారం కూడా జరుగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ వ్యవహారంలో హుందాగా ఉంటున్నారు. వివాదంపై ఆయన స్పందించలేదు. జగన్‌రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు వైసీపీకి చెందిన కొందరు ఎమ్మెల్యేలు ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి భువనేశ్వరి వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారు. అప్పుడు సమాజం మొత్తం భయం గుప్పిట్లో ఉన్నందున బాహాటంగా ప్రతిస్పందన రాలేదు. కానీ, నాటి దుశ్చర్యను సమాజం అసహ్యించుకుందని తాజా ఎన్నికల ఫలితాలు వెల్లడించాయి. ఇప్పుడు తెలంగాణలో కేసీఆర్ హయాంలో వలె కాకుండా స్వేచ్ఛ లభిస్తోంది. అప్పట్లో నోరు విప్పడానికి సినీ పరిశ్రమకు చెందినవారు సాహసించలేదు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఆనాటి ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ముందర సినీ ప్రముఖులు సాగిలపడాల్సిన పరిస్థితి ఉండేది. నాటి చేదు అనుభవాలను సినీ ప్రముఖులుగానీ, మరొకరుగానీ ఎలా మరచిపోగలరు? ఇప్పుడు ఉభయ రాష్ట్రాలలోనూ ఆ పరిస్థితులు లేవు. అందుకే మంత్రి సురేఖ వ్యాఖ్యలపై సినీ పరిశ్రమకు చెందినవారు స్థాయితో సంబంధం లేకుండా స్పందించగలిగారు.అక్కినేని నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్‌ను ఒక చెరువును ఆక్రమించి కట్టారని చెప్పి ప్రభుత్వం ఇటీవల కూలగొట్టింది. ఇప్పుడు సురేఖ వ్యాఖ్యలు కూడా ఆ కుటుంబాన్నే టార్గెట్ చేసుకున్నట్టుగా ఉన్నాయి. నాగార్జునకు ప్రస్తుతం టైం బాగోలేనట్టుగా ఉంది. ఆదాయాన్ని సమకూర్చి పెడుతున్న ఎన్ కన్వెన్షన్ నేలమట్టం కాగా ఇప్పుడు మానసిక వేదనకు గురికావాల్సిన పరిస్థితి. రాజకీయ నాయకులు, సినీ ప్రముఖులు కలసి మెలసి ఉండేవారు. సినీ రంగానికి చెందిన వారితో, ముఖ్యంగా హీరోలతో గొడవలు పెట్టుకోవడానికి అధికారంలో ఉన్న పార్టీలు ఇష్టపడేవి కావు. జగన్‌రెడ్డి వచ్చి, సినిమా హీరోలు రియల్ హీరోలు కారని రుజువుచేశారు. తన అధికారానికి దాసోహం అనేలా చేసుకున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సినిమా వాళ్లతో ప్రత్యేకంగా గొడవ పడలేదు.

# పునరుత్పాదక ఉద్యోగకల్పనలో భారత్ భేష్



అంతర్జాతీయ పునరుత్పాదక ఇంధన సంస్థ (ఐఆర్ఇఎన్ఎ), అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) సంయుక్తంగా చేసిన విడుదల చేసిన నివేదిక 2024 విడుదలచేసింది. ఇది పునరుత్పాదక ఇంధన విస్తరణ, పారిశ్రామిక వృద్ధి, నైపుణ్యాభివృద్ధి, లేబర్ మార్కెట్ కార్యక్రమాలకు సంబంధించిన ఉద్యోగాల సృష్టిని ప్రభావితం చేసే ప్రభుత్వ, ప్రైవేట్ రంగ విధానాలను నివేదిక అంచనా వేస్తుంది. ఇది పునరుత్పాదక ఇంధన రంగంలో ఉపాధి ధోరణుల యొక్క సమగ్ర అవలోకనాన్ని అందిస్తుంది. ఈ నివేదిక ప్రకారం పునరుత్పాదక శక్తిరంగంలో 2023లో కల్పించబడ్డ ఉద్యోగాలు 1.67 కోట్లుగా నమోదయ్యాయి. అంతకు ముందు యేడాది ఇవి 1.37కోట్లగా ఉన్నాయి. ఇది 18 శాతం వార్షిక పెరుదలకు సమానం. అయితే ప్రపంచవ్యాప్తంగా ఒకే తీరునలేదు. ప్రపంచ సౌర, పవన సామర్థ్యంలో మూడింట రెండు వంతులు చైనాలోనే ఉద్యోగాలు కల్పించబడ్డాయి. 70.4 లక్షల పునరుత్పాదక శక్తి ఉద్యోగాలతో చైనా అగ్రగామిగా ఉంది. ఇది ప్రపంచ మొత్తంలో 46 శాతానికి సమానం. తరువాత స్థానంలో 18 లక్షల ఉద్యోగాలతో యూరోపియన్ యూనియన్, 15.6 లక్షలతో బ్రెజిల్ ఉంది. యునైటెడ్ స్టేట్స్, ఇండియాలు ఒక్కొక్కటి దాదాపు పది లక్షల ఉద్యోగాలను కల్పిస్తున్నాయి. వేగంగా అభివృద్ధి చెందుతున్న సోలార్ ఫోటోవోల్టాయిక్స్ (పివి) రంగం నుండి బలమైన ప్రేరణ కొనసాగింది. ఇది ప్రపంచవ్యాప్తంగా 72 లక్షల ఉద్యోగాలకు మద్దతు ఇచ్చింది. వీటిలో 46 లక్షలు చైనాలోనే ఉన్నాయి. ద్రవ జీవ ఇంధనాలు రెండవ అతిపెద్ద ఉద్యోగాలను కల్పిస్తున్నాయి. తరువాత జలవిద్యుత్, పవన రంగాలలో ఉన్నాయి. జీవ ఇంధనాల ర్యాంకుల్లో బ్రెజిల్ అగ్రస్థానంలో ఉంది. ఈ రంగంలో ప్రపంచంలోని 28 లక్షల ఉద్యోగాలలో మూడవ వంతు వాటాను కలిగి ఉంది. విపరీతమైన ఉత్పత్తి ఇండోనేషియాను రెండవ స్థానంలో ఉంచింది. ఇది ప్రపంచ జీవ ఇంధనాల ఉద్యోగాలలో నాలుగింట ఒక




వంతుకు సమానం. బ్రెజిల్, చైనా, భారతదేశం, పాకిస్తాన్, వియత్నాం పరిశ్రమలో అతిపెద్ద యజమానులుగా ఉన్నాయి. పవన రంగంలో, చైనా, ఐరోపాలు ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నాయి. టర్బైన్ తయారీ, ఇన్‌స్టాలేషన్‌లలో అగ్రగామిగా ఈ దేశాలు ప్రపంచవ్యాప్తంగా మొత్తం 15 లక్షల ఉద్యోగాలకు వరుసగా 52 శాతం, 21 శాతం సహకారం అందించాయి. అపారమైన వనరుల ఉన్నప్పటికీ ఆఫ్రికా ప్రపంచ పునరుత్పాదక పెట్టుబడిలో కొద్దిపాటి వాటాను మాత్రమే పొందుతోంది. ఇది 2023లో మొత్తం 3.24 లక్షల పునరుత్పాదక ఉద్యోగాలను మాత్రమే కల్పించాయి. 2030 నాటికి పునరుత్పాదక శక్తి సామర్థ్యాన్ని మూడు రెట్లు పెంచాలంటే ప్రపంచం వేగవంతంగా చర్యలు తీసుకోవాలి.

మన దేశపరిస్థితి:

2023లో ఈరంగంలో మనదేశం మొత్తం 10.2 లక్షల ఉద్యోగాలను కల్పించింది. దేశంలో పునరుత్పాదక రంగంలో ఉద్యోగాల కల్పనలో జలవిద్యుత్ రంగం దాదాపు 4,53,000 ఉద్యోగాలను కల్పించి అగ్రగామిగా ఉంది. ప్రపంచ మొత్తంలో 20% వాటాను కలిగి ఉంది. చైనా తర్వాత రెండవది. భారతదేశంలోని సోలార్ పి.వి రంగం ఆన్ గ్రిడ్, ఆఫ్ గ్రిడ్ సిస్టమ్‌లలో దాదాపు 3,18,600 మంది ఉద్యోగులను కలిగి ఉంది. భారతదేశం 2023లో 9.7 గిగా వాట్ సౌర పివి సామర్థ్యాన్ని జోడించింది. కొత్త ఇన్‌స్టాలేషన్‌లు సంచిత సామర్థ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఐదవ స్థానంలో నిలిచింది. ఇది సంవత్సరం చివరి నాటికి 72.7 గిగా వాట్సుకి చేరుకుంది. భారతదేశం యొక్క కార్యాచరణ మాడ్యూల్ తయారీ సామర్థ్యం 2023లో 46 గిగా వాట్స్ గా ఉంది. 2024లో 58 గిగా వాట్స్ కి పెరుగుతుందని అంచనా వేయబడింది. అదేవిధంగా వోల్టాయిక్ సెల్ తయారీ సామర్థ్యం 2023లో 26 గిగా వాట్స్ గా ఉంది. 2024లో 32 గిగా వాట్స్ కి చేరుతుందని అంచనా వేయబడింది. దీనితో భారతదేశం ప్రపంచవ్యాప్తంగా చైనా తర్వాత రెండవ అతిపెద్ద పివి తయారీదారుగా అవతరించింది. 2023లో గ్రిడ్ కనెక్ట్ చేయబడిన సోలార్ పివిలో 2,38,000 ఉద్యోగాలను కలిగి ఉందని అంచనా వేసింది. ఇది 2022 నుండి 18% పెరుగుదల. ఆఫ్ గ్రిడ్ సోలార్ సెక్టార్‌లో దాదాపు 80,000 మంది పనిచేశారు. భారతదేశం 2023లో 44.7 గిగా వాట్స్ సంచిత పవన విద్యుత్ సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఇది ప్రపంచ వ్యాప్తంగా నాల్గవ స్థానంలో ఉంది. 2023లో దేశం 2.8 గిగా వాట్స్ పవన సామర్థ్యాన్ని జోడించింది. ఇది ఐదు సంవత్సరాల మందవృద్ధి తర్వాత గణనీయమైన పెరుగుదలను నమోదు చేసింది. భారతీయ పవన రంగం 2023లో సుమారు 52,200 మందికి ఉపాధిని కల్పించింది. దాదాపు 40% కార్యకలాపాలనిర్వహణలో, 35% సంస్థాపనలో ఉంది. 2023లో భారతదేశంలోని పునరుత్పాదక ఇంధన రంగంలో 10.2 లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు, ఇందులో హైడ్రోపవర్, సోలార్ ఫోటోవోల్టాయిక్‌లు అత్యధిక వ్యక్తులకు ఉపాధిని కల్పించాయి. దానికి అదనంగా, పవన శక్తి 52,000 ఉద్యోగాలను సృష్టించింది, లిక్విడ్ బయోఫ్యూయల్స్ 35,000, సాలిడ్ బయోమాస్ 58,000 ఉద్యోగాలను అందించాయి. సోలార్ హీటింగ్, కూలింగ్ సెక్టార్‌లో 17,000 మందికి ఉపాధి లభించింది. బయోగ్యాస్ 85,000 ఉద్యోగాలను సృష్టించింది.

పునరుత్పాదక వనరుల నుండి వార్షిక విద్యుత్ ఉత్పత్తి పునరుత్పాదక శక్తి కోసం భారతదేశం యొక్క అంకితభావం ఇటీవలి సంవత్సరాలలో వార్షిక విద్యుత్ ఉత్పత్తి ధోరణులలో స్పష్టంగా కనిపిస్తుంది.

**మన ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు:**

భారతదేశం అనేక రకాల కార్యక్రమాల ద్వారా స్థిరమైన ఇంధన భవిష్యత్తును వేగవంతం చేస్తోంది. ముఖ్య కార్యక్రమాలలో నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్, పి.యం కుసుమ్, పియం సూర్య ఘర్ పథకాలు ఉన్నాయి. ఈ ప్రయత్నాలు పునరుత్పాదక శక్తిని స్వీకరించడమే కాకుండా గణనీయమైన ఉద్యోగ అవకాశాలను కూడా సృష్టిస్తాయి. ప్రపంచ పునరుత్పాదక శక్తి రంగంలో శ్రామికశక్తి 2022లో 1.37 కోట్ల నుండి 1.62 కోట్లకు పెరిగింది. ఈ పెరుగుదలకు భారతదేశం గణనీయమైన సహకారం అందించింది. భారతదేశంలో పునరుత్పాదక శక్తి వృద్ధి చెందుతూనే ఉంది. ఇది ఆర్థిక వ్యవస్థను పెంచడమే కాకుండా లక్షల మందికి స్థిరమైన జీవనోపాధిని కూడా సృష్టిస్తోంది. హరిత భవిష్యత్తును రూపొందించడంలో ఈ రంగం కీలక పాత్ర పోషిస్తుంది. ఇంధన స్వాతంత్ర్యం, పర్యావరణ స్థిరత్వం వైపు భారతదేశం యొక్క ప్రయాణానికి మద్దతు ఇస్తుంది. అదే సమయంలో దేశవ్యాప్తంగా ఉపాధి కోసం కొత్త మార్గాలను తెరుస్తుంది.

# మేధోవికాసమే లక్ష్యం కావాలి

బండెడు పుస్తకాలు భుజాన వేసుకొని పాఠశాలలకు వెళ్ళే పిల్లలకు చివరికి మిగులుతోంది మోత బరువే తప్ప జ్ఞానం కాదు! జీవితానికి అక్కరకు రాని చదువులు ఇప్పుడు దేశానికి అతిపెద్ద సమస్యగా ఉన్నాయి. పాఠాలను బట్టీయం వేయించి, తిరిగి వాటిని అప్పజెప్పించుకొని, పరీక్షల్లో అవే పాఠాలు వారిచేత రాయించే రొడ్డకొట్టుడు విధానాలకు చెల్లుచీటీ పాడక పోతే- మున్ముందు సొంతంగా ఆలోచించే బుద్ధి జీవులే దేశంలో కనిపించకుండా పోయే ప్రమాదం ఉంది. ఒత్తిడికి లోనుకాకుండా పరీక్షలకు సిద్ధం కావడమెలా అన్న విషయంపై దేశవ్యాప్తంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల ప్రసంగించారు. మరోవంక వచ్చే విద్యా సంవత్సరం నుంచి జాతీయ విద్యా పరిశోధన శిక్షణ మండలి (ఎన్‌సీఈఆర్‌టీ) పాఠ్యాంశాలను సగానికి తగ్గిస్తామని మానవ వనరుల అభివృద్ధి శాఖామాత్యులు ప్రకాశ్ జావడేకర్ తాజాగా ప్రకటించారు. అయితే జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయ పరిధిలోని పాఠశాలల్లో హాజరును తప్పనిసరిగా మారుస్తూ ప్రభుత్వం ఇటీవల వెలువరించిన నిర్ణయంపట్ల మాత్రం విద్యార్థులనుంచి వ్యతిరేకత వ్యక్తమవుతోంది. చెవిపట్టుకు మెలివేసి పిల్లలను ఠంచనుగా స్కూలుకు తీసుకురావడం అన్ని సందర్భాల్లోనూ ఆమోదయోగ్యం కాదు. అసలు ఇలాంటి విధానాలవల్ల విద్యావ్యవస్థ బాగుపడుతుందా అన్నది ఆలోచించాల్సి ఉంది.పాఠ్యాంశాలను సంపూర్ణంగా అవగాహన చేసుకోవడం, పరీక్షల్లో మంచి మార్కులు సంపాదించడం రెండూ వేర్వేరు ప్రక్రియలు! పరీక్షల్లో కేవలం అత్యధిక మార్కులు సంపాదించడమే లక్ష్యంగా పిల్లలపై ఒత్తిడి తీసుకువస్తే వారి మానసిక వికాసం ఆగిపోతుంది. అవగాహనకు కొదవపడుతుంది. కానీ దేశంలో దురదృష్టవశాత్తూ జరుగుతోంది ఇదే! విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల దృష్టి మార్కుల చుట్టే తిరుగుతోంది. పుస్తకాల్లోని పాఠాలపై సంపూర్ణ అవగాహన ఏర్పడినప్పుడే వాటిని సరిగ్గా నేర్చుకున్నట్లు లెక్క! తమ అభిరుచులకు అనుగుణమైన అంశాలు ఎంపిక చేసుకొని, సహజ సిద్ధమైన పద్ధతిలో, తమకు అనుకూలమైన వాతావ రణంలో వాటిని నేర్చుకునే వెసులుబాటు విద్యార్థులకు ఉండాలి. ఈ మొత్తం ప్రక్రియలో ఉపాధ్యాయులు కేవలం సమన్వయ కర్తలుగానే ఉండాలి. పిల్లలను యంత్రాలుగా మార్చి, పాఠాలు బట్టీ వేయించే అహేతుక పథంలో ఉపాధ్యాయలోకం ప్రయాణం చేయరాదు. పిల్లల సర్వతోముఖాభివృద్ధికి




దోహదం చేసే విద్యా విధానం నేడు దేశానికి అవసరం. సామాజిక బాధ్యతను తెలియజెప్పి, విద్యార్థులను బాధ్యతగా పెంచే చదువులకు ప్రభుత్వాలు పెద్దపీట వేయాలి. నిత్య జీవన పథంలో అవసరపడే విజ్ఞానం, నైపుణ్యాలను సమకూర్చుకోవడంపై విద్యార్థులు దృష్టిపెట్టాలి. పాత పద్ధతుల్లోనే ఇంకా బట్టీయం చదువులను పట్టుకు వేలాడితే దేశానికీ, విద్యార్థులకూ ఇసుమంతైనా ప్రయోజనం ఉండదు.తరగతి గదుల్లో విద్యార్థుల హాజరుకు నిక్కచ్చి కొలబద్ధలు ప్రతిపాదిస్తూ ప్రభుత్వం ఇటీవల వెలువరించిన నిర్ణయం చూస్తే మనం తప్పు దారిలో వెళుతున్నామేమో అనిపిస్తోంది. బలవంతంగా కూర్చోబెట్టి, అదే పనిగా ఊదరగొడితే పిల్లల బుర్రల్లోకి చదువులు ఎక్కవు! విద్యార్థుల్లోని సహజ నైపుణ్యాలకు పదునుపెడుతూ, వారిలో కొత్త ఆలోచనలు రగిలిస్తూ పాఠాలు బోధించగల సామర్థ్యం ఉన్న ఉపాధ్యాయులను తయారు చేయడంపై ఇప్పుడు ప్రధానంగా దృష్టి పెట్టాలి. అలాంటి గొప్ప గురువులను తయారు చేసుకోగలిగితే పిల్లలు తరగతి గదులు వదిలి ఒక్క క్షణం బయటకు పొమ్మన్నా పోరు! అర్థంకాని సూత్రీకరణలను పిల్లల బుర్రల్లోకి బలవంతంగా కూరే ప్రయత్నం చేసినన్నాళ్లూ స్కూళ్లు... పిల్లలకు చేరువ కాలేవు. కొందరు విద్యార్థులు పాఠాలను త్వరగా నేర్చుకోగలరు... ఇంకొందరికి రెండు మూడు సార్లు అదనంగా చదివితే తప్ప అది సాధ్యం కాదు. పాఠం నేర్చుకోవడానికి విద్యార్థులు ఎంత సమయం తీసుకున్నారన్న దానికన్నా- అందులోని సారాన్ని వారు నిర్దుష్టంగా అర్థం చేసుకున్నారా లేదా అన్నదే ముఖ్యం. పాఠాలపై పిల్లలకు సంపూర్ణ అవగాహన ఏర్పడే వరకూ వారికి సమయం ఇస్తూనే ఉండాలి. అంతేగానీ నిర్దిష్ట కాలావధిలో పాఠాలు అప్పజెప్పాలంటే వారు బట్టీ కొడతారే కానీ, వాటిని అర్థం చేసుకొనే ప్రయత్నం చేయరు!

వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఎన్‌సీఈఆర్‌టీ పాఠ్య ప్రణాళికను సగానికి తెగ్గోస్తామని మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి ప్రకాశ్ జావడేకర్ ప్రకటించడం బాగానే ఉంది. పాఠాల బరువు తగ్గించడంతోపాటు వాటి నాణ్యతను పెంచడం, అభ్యసన తీరుతెన్నుల్ని మార్చడం కూడా ఇప్పుడు అవసరం. కేవలం ఏదో ఒక ఉద్యోగం సంపాదించుకొని, జీవితంలో కుదురుకోవడమే లక్ష్యంగా విద్యార్థులకు చదువులు చెబుతున్నామా లేక వారి సర్వతోముఖ వికాసాన్నీ తద్వారా జాతి అభివృద్ధినీ కాంక్షిస్తున్నామా అన్న విషయాన్ని తేల్చుకోవలసి ఉంది. కేవలం ఉద్యోగంలో కుదురుకోవడమే చదువుల లక్ష్యమైతే విద్యావిధానం కొరగానిదిగానే మిగిలిపోతుంది. విద్యార్థులకు తరగతి గదుల్లో పాఠాలను విశదీకరించడంతోపాటు, వారికి ఆచరణాత్మక జ్ఞానం అలవడేట్లుగానూ చర్యలు తీసుకోవాలి. గ్రామాలు, పట్టణాలు, నగరాల్లో సామాజిక, ఆర్థిక వికాసాన్ని దగ్గరనుంచి గమనించేందుకు వారికి అవకాశం ఇవ్వాలి. చదువులకూ సమాజానికీ మధ్య నెలకొన్న అంతరాన్ని పూడ్చాలి.

హాజరు తప్పనిసరి చేయడమంటే తరగతి గదులను జైళ్లుగా మలచి, విద్యార్థులను ఖైదీలుగా మార్చడమే! ఇలాంటి ఒత్తిళ్ల మధ్య విద్యార్థుల మేధోవికాసం ఆగిపోతుంది... చివరికి ఎందుకూ అక్కరకు రాని మార్కులే మిగులుతాయి!



## శ్రీలలితా సహస్రంలో యోగ రహస్యాలు



శ్రీ లలితా సహస్ర నామం ఆవిర్భావం గురించి ఒక కథ ఉంది. తనకు అత్యంత రహస్యమైన సహస్రనామాలను ఉపదేశించవలసిందిగా శ్రీ మహావిష్ణువు అవతారమైన హయగ్రీవుణ్ణి అగస్త్య మహర్షి కోరాడు. అప్పుడు హయగ్రీవుడు లలితా సహస్రనామాలకు అనంతమైన శక్తి ఉంది కాబట్టి యోగ్యులైన

శ్రీలలితా సహస్రంలో యోగ రహస్యాలు

శ్రీ లలితా సహస్ర నామం ఆవిర్భావం గురించి ఒక కథ ఉంది. తనకు అత్యంత రహస్యమైన సహస్రనామాలను ఉపదేశించవలసిందిగా శ్రీ మహావిష్ణువు అవతారమైన హయగ్రీవుణ్ణి అగస్త్య మహర్షి కోరాడు. అప్పుడు హయగ్రీవుడు లలితా సహస్రనామాలకు అనంతమైన శక్తి ఉంది కాబట్టి యోగ్యులైన పుణ్యాత్ములకు మాత్రమే దాన్ని తెలియజేయాలనే సూచనతో... శ్రీలలితా సహస్రనామ మూలాన్ని అగస్త్యుడికి ఉపదేశించాడు. దానికి స్వరకర్తలు వాసిని తదితర వాగ్దేవతలు. శ్రీలలితా దేవి ఆజ్ఞపై వారు లలితా సహస్ర నామ స్తోత్రాన్ని రచించారు. రహస్యమైన మంత్రాలతో కూడిన వెయ్యి నామాలను సమకూర్చారు. దాన్ని సాక్షాత్తూ శ్రీ లలితాదేవి సమక్షంలో వారు, ఇతర దేవతలు పఠించారు. అది విని ముగ్ధురాలైన అమ్మవారు... "ఈ నామాలను ఎవరు అనుసరిస్తారో, అర్థం తెలుసుకొని ఆచరిస్తారో, రోజూ ఎవరు ఈ స్తోత్రాన్ని చదువుతారో వారి పట్ల నేను ప్రీతిని కలిగి ఉంటాను. వారి యోగక్షేమాలను స్వయంగా చూసుకుంటాను" అని ప్రకటించారు. ఈ స్తోత్రం అన్ని రకాల సమస్యలకు శక్తిమంతమైన పరిష్కారమని శ్రీ మాతాజీ నిర్మలాదేవి చెప్పారు. ఈ స్తోత్రం 'బ్రహ్మాండపురాణం'లోని 36వ అధ్యాయంలో... 'లలితోపాఖ్యానం'లో ఉంది. అందులో శ్రీలలితాదేవిని సకల శక్తిస్వరూపిణిగా, సృష్టిస్థితి లయాధికారిణిగా వర్ణించారు. ఈ స్తోత్రం గురించి తెలియనివారు ఉండరు. నిత్యపారాయణ చేసేవారు చాలామంది ఉంటారు. కానీ అమ్మవారి నామాలను అర్థం చేసుకొని, వాటిని ధ్యానంలో ప్రత్యక్షంగా అనుభూతి చెందుతూ, అనన్యమైన భక్తిశ్రద్ధలతో పారాయణ చేసేవాళ్ళు చాలా తక్కువమంది ఉంటారు. జాగ్రత్తగా గమనిస్తే... మన సూక్ష్మ శరీరంలో ఉన్న వివిధ శక్తి కేంద్రాలు లేదా చక్రాల దగ్గర... శక్తి స్వరూపిణి అయిన అమ్మవారు ఏ విధంగా కొలువై ఉంటారో ఈ స్తోత్రంలో వర్ణించి ఉంది. ఈ చక్రాలన్నీ మన శరీరంలోనే ఉన్నాయి. అంటే మన దేహంలోనే వివిధ చక్రాలలో, విభిన్న రూపాలలో అమ్మవారు కొలువై ఉన్నారు. ఆమె శక్తి గద్వారానే మానవుని సూక్ష్మ శరీరంతో పాటు అండపిండ బ్రహ్మాండాలతో నిండిన ఈ చరాచర జగత్తు సమస్తం నడుస్తోంది.

ఈ స్తోత్రంలో అమ్మవారిని 'అంతర్ముఖ సమారాధ్యా బహిర్ముఖ సుదుర్లభా' అని వర్ణిస్తారు. అంటే మన చిత్తం బహిర్ముఖమై ఉన్నప్పుడు ఆ తల్లిని చేరుకోవడం కష్టం. అంతర్ముఖులమై ధ్యానం చేస్తేనే కుండలినీ శక్తి జాగృతం అవుతుంది. అలాగే ఆమెను 'మహామాయ'గా పేర్కొన్నారు. అంటే ఆమె మన లోపల ఉంటూ... ప్రలోభాలకు గురి చేసి పరీక్షిస్తుంది. సద్గుణాలతో ఆ మాయను దాటిన వారిని అనుగ్రహిస్తుంది. అప్పుడు వారు మాయ నుంచి విముక్తి పొందుతారు. వారిలో కుండలినీ శక్తి ఉత్థానం చెంది... మోక్ష ప్రాప్తి కలుగుతుంది. ఆమె ఒక కంటి చూపుతో బ్రహ్మాండాన్ని సృష్టించగలదు,

## కర్పూరవల్లి కమనీయం



వాము ఆకునే కర్పూరవల్లి అంటారు. దీనికి మెక్సికన్ మింట్ అనే ఇంకొక పేరు కూడా ఉంది. కొద్దిపాటి జాగ్రత్తలతో, చిన్న ప్రదేశాల్లో ఈ మొక్కను పెంచుకోవచ్చు. పోషకాల నిలయమైన ఈ ఆకుతో ఒరిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలుసుకుందాం!ఈ ఆకు, గొంతు నొప్పి, జలుబులను తగ్గిస్తుంది. ఆకును నమలి, రసం మింగడం వల్ల గొంతు నొప్పి తగ్గుతుంది. ఆకు రసాన్ని తేనెతో కలిపి తీసుకోవడం వల్ల జలుబు తగ్గుతుంది.వానాకాలం, చలికాలాల్లో ఈ ఆకుతో బజ్జీలు వండుకుని తినడం ద్వారా దీన్లోని ఔషధగుణాలను ఉపయోగించుకోవచ్చు.ఈ ఆకులను నూరి గాయాలకు, దెబ్బలకూ, కాలిన బొబ్బలకూ పట్టు వేయవచ్చు.అజీర్తి, నోటి పుండ్లు, చర్మ ఇన్‌ఫెక్షన్లు, వెక్కిళ్లు, పొట్టలో నొప్పుల నుంచి ఈ ఆకు ఉపశమనాన్ని అందిస్తుంది.

ఇమ్యూనిటీని పెంచుకోవడం కోసం ఈ ఆకులతో తయారుచేసుకున్న కషాయం తాగాలి.కర్పూరవల్లి ఆకులను మరగకాచి, ఆవిరి పడితే ఛాతీలో పేరుకున్న కఫం కరుగుతుంది. రసాన్ని ఛాతీకి పూసుకున్నా ఫలితం ఉంటుంది.కర్పూరవల్లితో తయారుచేసిన ఎసెన్షియల్ ఆయిల్, యాంటీ కేన్సర్ గుణాలను కనబరిచినట్టు పరిశోధనల్లో రుజువైంది.

# ఫిర్ భీ దిల్ హై హిందుస్థానీ



పుట్టింది ఇంగ్లిస్తానీ(బ్రిటన్)లో... ఉద్యోగం చేసింది జపాన్‌లో... కానీ సంధ్యాసూరి మనసంతా భారతీయం. ఎందుకంటే... ఆమె తీసిన రెండు డాక్యుమెంటరీలు, ఒక షార్ట్ ఫిల్మ్, తొలి ఫీచర్ ఫిల్మ్ 'సంతోష్'... అన్నిటికీ ఇండియానే నేపథ్యం. 'సంతోష్' ఈ ఏడాది 'కేన్ ఫిల్మ్ ఫెస్టివల్'లో ప్రదర్శితమయింది. దాన్ని యూకె ప్రభుత్వం 'ఆస్కార్'కు తమ అధికారిక ఎంట్రీగా ఎంపిక చేసింది.'జీవితానుభవాలు, సమాజంలోని సంఘటనలే గొప్ప కథలవుతాయి' అంటున్న సంధ్య తన సినీ ప్రయాణం గురించి ఏం చెబుతున్నారంటే...

జపాన్ నాలో సృజనాత్మకతకు రెక్కలు తొడిగింది. ఖాళీ దొరికినప్పుడల్లా కెమేరాతో ఏదో ఒక ప్రాంతానికి వెళ్ళడం, ఫొటోలు, వీడియోలు తియ్యడం.... ఇదే పని. అప్పుడే ఫిల్మ్ మేకర్ కావాలనే కోరిక కలిగింది.

"నా చిన్నప్పుడు... రోజూ రాత్రి నాన్న ఇంటికి వచ్చేవరకూ మేలుకొని ఉండేదాన్ని. నిద్రపోయేముందు ఆయన ఎన్నో కథలు చెప్పేవారు. అవన్నీ దాదాపు ఇండియాకు సంబంధించినవే. నాలో భారతీయ మూలాలు, భావోద్వేగాలు బలపడడానికి అవే కారణం. నాన్న యశ్‌పాల్ సూరి డాక్టర్. బ్రిటన్‌లోని టీసైడ్‌లో ఉన్న ఒక ఆసుపత్రిలో ఉద్యోగం.. నేను పుట్టింది, పెరిగింది టీసైడ్‌కి దగ్గర్లో ఉన్న డార్లింగ్టన్‌లో. అందరూ నేను నాన్నలా డాక్టర్ అవుతాననుకున్నారు. కానీ నాకు లెక్కలంటే ఆసక్తి. అందులోనే గ్రాడ్యుయేషన్ చేశాను. ఉద్యోగం మాత్రం బ్రిటన్‌లో చెయ్యకూడదనుకున్నాను. జపాన్‌లో టీచర్ ఉద్యోగానికి అప్లై చేస్తే... నన్ను ఎంపిక చేశారు. ఈ సంగతి చెప్పినప్పుడు నా కుటుంబం కానీ, స్నేహితులు కానీ ఆశ్చర్యపోలేదు. ఎందుకంటే... "అందరి విషయాలూ సంధ్యకే కావాలి. ప్రతిదానిలో దూరిపోతుంది' అనే గొప్ప పేరుంది నాకు. అది నిజమే... అన్నీ తెలుసుకోవాలనే కుతూహలం నాకు బాగా ఎక్కువ. అలాగే అపరిచితమైన ప్రదేశాల్లో పర్యటించడం కూడా. జపాన్ నాలో సృజనాత్మకతకు రెక్కలు తొడిగింది. ఖాళీ దొరికినప్పుడల్లా కెమేరాతో ఏదో ఒక ప్రాంతానికి వెళ్ళడం, ఫొటోలు, వీడియోలు తియ్యడం.... ఇదే పని. అప్పుడే ఫిలిమ్ మేకర్ కావాలనే కోరిక కలిగింది. అది నానాటికీ బలపడింది. జపాన్ నుంచి వెనక్కు వచ్చాను. బ్రిటన్‌లోని బకింగ్‌హామ్‌షైర్‌లో ఉన్న 'నేషనల్ ఫిలిమ్ అండ్ టెలివిజన్ స్కూల్' (ఎన్ఎఫ్‌టిఎస)లో 'డాక్యుమెంటరీ ఫిలిమ్‌మేకింగ్ కోర్సు'లో చేరాను. స్కాలర్‌షిప్ కూడా సాధించాను. దాంతో నా జీవితంలో కొత్త అధ్యాయం మొదలైంది.

నాన్న టేపులతో...

ఒక చిత్ర నిర్మాణంతో ముడిపడి ఉండే ప్రతి దశ గురించి 'ఎన్ఎఫ్‌టిఎస'లో నేను తెలుసుకున్నాను. 'ఎలాంటి కాన్సెప్టులు ఎంచుకోవాలి?, వాటిని ఆకట్టుకొనేలా ఎలా చెప్పాలి?' అని ప్రణాళికలు వేసుకొనేదాన్ని. కానీ కోర్సు పూర్తయ్యాక, ఒక డాక్యుమెంటరీ తియ్యాలని అనుకున్నప్పుడు... భారతదేశ నేపథ్యంలోనే అది ఉండాలనుకున్నాను. కానీ నేను పెద్దగా కష్టపడలేదు. దానికి కారణం కూడా మా నాన్నే. ఆయన చాలా క్రియేటివ్ పర్సన్. భారతదేశం నుంచి బ్రిటన్‌కు వలస వచ్చిన తరువాత.. తన అనుభవాలను ఆయన టేప్‌లలో రికార్డ్ చేసి, ఇండియాలోని మా వాళ్ళకు పంపేవారు. అవి నాకు వినిపించేవారు. వాటిని ఆధారంగా తీసుకొని... 2005లో నా మొదటి డాక్యుమెంటరీని రూపొందించాను. దాని పేరు 'ఐ ఫర్ ఇండియా'. 2006లో అది విడుదలై... 'సన్‌డ్యాన్స్ ఫిలిమ్ ఫెస్టివల్'లో 'గ్రాండ్ జ్యూరీ ప్రైజ్‌కు నామినేట్ అయింది. ఆ తరువాత వ్యక్తిగత కారణాల వల్ల పదేళ్ళకి పైగా సుదీర్ఘమైన విరామం వచ్చింది. ఆ సమయంలో 'ఆక్స్‌ఫామ్' అనే ఛారిటీ సంస్థకు అనుబంధంగా ఒక ఫిల్మ్ యూనిట్ నిర్వహించాను. డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, హయితి తదితర దేశాల్లో ప్రకృతి విపత్తులను, అభివృద్ధి కార్యక్రమాలను చిత్రీకరించాను. ఇండియాలో కూడా ఒక ఏడాది ఉన్నాను. ఎన్నో స్క్రిప్ట్‌లు తయారు చేసుకున్నాను. బ్రిటిష్ ఇండియాలో భారతీయులు, బ్రిటిష్ వారి జీవనం, వారి మధ్య సామాజిక సంబంధాలు ఎలా ఉండేవి? అనేది ప్రధానాంశంగా... 'ఎరౌండ్ ఇండియా విత్ ఎ మూవీ కెమేరా' అనే డాక్యుమెంటరీ తీశాను. దానికోసం బ్రిటిష్ ఫిల్మ్ ఇనిస్టిట్యూట్ ఆర్కైవ్స్‌లోని ఫుటేజిని ఉపయోగించాను. వాటికి ఇండియాలో నేను తీసిన దృశ్యాలను జోడించి... 2018లో విడుదల చేశాను. అదే ఏడాది రూపొందించిన నా మొదటి షార్ట్ ఫిల్మ్ 'ది ఫీల్డ్'కూడా విడుదలయింది. టొరొంటో ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో 'బెస్ట్ ఇంటర్నేషనల్ షార్ట్ ఫిలిమ్', 'మెల్బోర్న్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్'లో 'బెస్ట్ ఫిక్షన్ షార్ట్ ఫిల్మ్' అవార్డులను గెలుచుకోవడంతో పాటు పలు చలనచిత్రోత్సవాలకు నామినేట్ అయింది. హరియాణాలోని చిన్న వ్యవసాయ పట్టణమైన షెహ్‌జాదాపూర్‌లోని మొక్కజొన్న తోటల్లో పని చేసే లైలా అనే మహిళ చుట్టూ తిరిగే కథ అది. ఈ లఘు చిత్రం నాకు గొప్ప గుర్తింపు తెచ్చిపెట్టింది. పూర్తి నిడివితో ఒక ఫీచర్ ఫిల్మ్ తియ్యడానికి కావలసిన ఉత్సాహాన్ని నాలో కలిగించింది. ఆ చిత్రమే 'సంతోష్'. సంచలనం రేకెత్తించిన 2012 నాటి నిర్భయ సంఘటన దీనికి ప్రేరణ.

వారి వేదన నన్ను కదిలించింది...

నా దృష్టిలో సినిమా అనేది భావోద్వేగపరమైన మాధ్యమం. మన జీవితాలను, సమాజాలను పరిశీలిస్తే... తెరకెక్కించదగిన కథలు ఎన్నో తయారవుతాయి. నిర్భయ సంఘటన తరువాత భారతదేశ వ్యాప్తంగా జరిగిన ఆందోళనలను నేను చాలా దగ్గరగా పరిశీలించాను. ఆందోళన చేస్తున్న మహిళలను నియంత్రించడానికి ప్రయత్నిస్తున్న మహిళా పోలీసుల్లో కనిపించిన వేదన నన్ను కదిలించింది. వాళ్ళు కూడా ఆ మహిళల్లాంటివారే. వారిలోనూ ఆ సంఘటన పట్ల ఆగ్రహం ఉంటుంది. కానీ దాన్ని ప్రదర్శించడానికి బదులు... ప్రదర్శకులను నియంత్రించే బాధ్యత వారిది. కొన్నాళ్ళపాటు ఆ దృశ్యాలు నాకు పదే పదే గుర్తొస్తూ ఉండేవి. వాటి ఆధారంగా 2016లో ఒక కథ తయారు చేసుకున్నాను. కానీ నిర్మాతలను వెతకడం కష్టమయింది. చివరకు ఇంగ్లండ్, జర్మనీ, ఫ్రాన్స్, ఇండియాలకు చెందిన ఫిల్మ్ ఫండింగ్ సంస్థల భాగస్వామ్యంతో... ఆ చిత్రం పట్టాలెక్కింది. ఇది సంతోష్ సైని అనే మహిళా కానిస్టేబుల్ కథ. ఇది భారతదేశంలోని ఉత్తరప్రదేశ్ లాంటి ఒక రాష్ట్రంలో జరుగుతుంది. సంతోష్ భర్త విధి నిర్వహణలో మరణిస్తాడు. కారుణ్య నియామకం కింద ఆమెకు కానిస్టేబుల్ ఉద్యోగం వస్తుంది. అయితే... ఒక బాలిక హత్య కేసు పరిశోధన ఆమె జీవితంలో అనేక సమస్యలకు కారణం అవుతుంది. వర్గం, కులం, ధనం, అసహనం లాంటి వాటి ప్రభావం సమాజంలోని మనుషుల జీవితాల మీద తీవ్రంగా ఉంటుంది. వాటిని ఈ చిత్రంద్వారా చూపించడానికి ప్రయత్నించాను. లఖనవూ, ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో 44 రోజుల పాటు చిత్రీకరణ జరిగింది. యూపీని ఎంచుకోవడానికి కారణం... మాది ఆ ప్రాంతం కావడమే. స్థానికులు చాలామందిని వివిధ పాత్రలకు తీసుకున్నాం. 'సంతోష్' పాత్రలో ప్రముఖ నటి షహనా గోస్వామి అద్భుతంగా నటించింది. ఈ చిత్రం నా అత్యుత్తమ జీవితానుభవాల్లో ఒకటి. ఈ ఏడాది కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు ఈ చిత్రం నామినేట్ అయింది. తొలి ప్రదర్శన కూడా అక్కడే జరిగింది. బ్రిటన్‌లో, ఇండియాలో ఈ సినిమాను స్క్రీనింగ్ చేసినప్పుడు, మరికొన్ని చిత్రోత్సవాల్లో ప్రదర్శించినప్పుడు మంచి స్పందన వచ్చింది. ఇప్పుడు 'బ్రిటిష్ అకాడమీ ఆఫ్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఆర్ట్స్' (బిఎఎఫ్‌టిఎ) వచ్చే 'ఆస్కార్'లో 'ఇంటర్నేషనల్ ఫీచర్ ఫిల్మ్ అవార్డ్ కోసం బ్రిటన్ తరపు ఎంట్రీగా నా చిత్రాన్ని ఎంపిక చేసింది. ఈ సంగతి తెలియగానే నాలో కలిగిన సంతోషాన్ని మాటల్లో చెప్పలేను. నేను భారతీయ సంతతికి చెందినదాన్ని. భారతదేశంలోనే నా చిత్రాలన్నీ తీశాను. అది గర్వంగా భావిస్తున్నాను. నా తొలి ఫీచర్ ఫిల్మ్‌కే ఇలాంటి గుర్తింపు పొందడాన్ని ఇంకా నమ్మలేకపోతున్నాను. నా రాబోయే ప్రాజెక్టులకు ఇది కచ్చితంగా గొప్ప పునాదిగా నిలుస్తుంది."?





## ప్లాస్టిక్ సీసాలో పాలు పడితే ప్రమాదమట!



వినడానికి ఇది కొద్దిగా వింతగా ఉన్నా ఇది నిజం అంటున్నారు పరిశోధకులు. పాల సీసాల్లో ఉండే బిపిఎస్ అంటే బిస్‌ఫినాల్ అనే పదార్థం శరీరంలోకి చేరి పిల్లల ఆరోగ్యం మీద తీవ్ర ప్రభావం చూపుతుందన్న విషయం ఇటీవలి పరిశోధనలో వెల్లడైంది. ప్లాస్టిక్ సీసాతో పాలు తాగిన పిల్లల్లో పెద్దయిన తరువాత ఆస్తమా, సంతానలేమి, డయాబెటిస్ వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. వీరు కొన్ని కోతుల మీద పరిశోధనలు నిర్వహించారు. వీటి శరీరంలోకి బిపిఎస్ రసాయనం పంపి అనంతరం వాటిని పరిశీలించారు. తల్లి కోతుల్లో విపరీతమైన మార్పు వీరు గమనించారు. తల్లి కోతుల్లో ఉండే ఈస్ట్రోజన్ హార్మోను మీద ఈ రసాయనం ప్రతికూల ప్రభావాన్ని చూపడం వీరి దృష్టికి వచ్చింది. ఆరోగ్యంగా ఉండే తల్లి కోతి పలు అనారోగ్య సమస్యలకు గురికాగా, తన పిల్లలను పట్టించుకోకపోవడం, వాటి మీదే తిరగబడడం వంటి లక్షణాలు గుర్తించారు. ఇదంతా ఈ బిపిఎస్ రసాయన ఫలితమేనని వారు స్పష్టం చేస్తున్నారు. ప్లాస్టిక్ సీసాలతో పిల్లలకి పాలు పడితే పై ప్రమాదాలు తప్పకపోవచ్చని హెచ్చరిస్తున్నారు. తల్లులు తమ పిల్లలకు పాలు పట్టవలసివస్తే గాజు లేదా స్టీలు సీసాలో పట్టడం ఉత్తమమని సూచిస్తున్నారు. ప్లాస్టిక్ బాటిల్స్‌తో పాలు పట్టడం వలన అప్పటికప్పుడు వచ్చే నష్టమేమీ లేకపోయినా ఆ పిల్లలు పెరిగి పెద్దయిన తరువాత అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని చెబుతున్నారు.

## వారానికోరోజు విశ్రాంతి!



నడకా, పరుగూ, పరుగులాంటి నడక(జాగింగ్) .. ప్రతిరోజూ వీటిలో ఏదో ఒక్కదాన్నే చేస్తుంటారు చాలామంది. అది సరికాదు. వారంలో ఆరురోజులు(ఒక రోజు విశ్రాంతివ్వకతప్పదు!) విభిన్నంగా వ్యాయామాలు ఉండాల్సిందే. వారం గడిచాకా వాటి స్థాయి పెంచాల్సిందే. ఇవన్నీ సక్రమంగా సాగాలంటే ఈ విషయాలని మీరు తప్పకుండా గుర్తుంచుకోవాలి..

జిమ్‌లో మీకంటూ ప్రత్యేకంగా శిక్షకుడుంటే ఫర్వాలేదుకానీ.. మీకు మీరే చేయాలనుకుంటే తప్పకుండా మీకంటూ ఓ వ్యాయామ ప్రణాళిక ఉండాలి. సోమవారం కార్డియో నుంచి మొదలుపెట్టి ఎరోబిక్స్, వెయిట్ ఎక్సర్‌సైజ్, మళ్లీ వాటిలోనూ భుజాలూ, చేతులూ, కాళ్లకంటూ వేర్వేరుగా వ్యాయామాలు ఉండేలా చూసుకోవాలి. మీరు ఏవి చేస్తున్నా ఒకరోజు తప్పకుండా విశ్రాంతి ఉండాలి. ఆ విశ్రాంతికి ముందురోజు మీకిష్టమైన, మీలో ఉత్సాహం పెంచే వ్యాయామాలే చేయండి.

- వ్యాయామం ఏదైనా సరే.. దేని తర్వాత ఏది చేస్తున్నారు? ఎన్ని రౌండ్‌లు చేయగలుగుతున్నారు? ఇలా ప్రతిదీ రాసుకోవడంలో తప్పులేదు. ఆ తర్వాతి నుంచి కచ్చితంగా వాటిని పాటించండి. ముందువారం కంటే 'రిపీట్స్' సంఖ్యని పెంచేందుకు ప్రయత్నించండి. అప్పుడే మీకు వ్యాయామ ఫలాలు పూర్తిగా అందుతాయి.
- వ్యాయామం చేసేటప్పుడు.. ఒకట్రెండు రోజులు మానడం మామూలేకానీ వరసగా మూడురోజులు మించకుండా జాగ్రత్తపడండి. ఒకవేళ మించిపోతే.. మళ్లీ వ్యాయామాలు మొదలుపెట్టేటప్పుడు ఎక్కువ బరువులెత్తొద్దు. ఒకట్రెండు రోజులు ఎరోబిక్స్ చేసి ఆ తర్వాతి నుంచి మీ ప్రణాళిక ప్రకారమే వెళ్లండి.

## విటమిన్ ఇ ఎందుకంటే..



విటమిన్ ఇ పోషకం స్వీట్‌కార్న్, నట్స్, ఆకుకూరలూ, కూరగాయలూ, గోధుమలు.. ఇలా రకరకాల వాటిల్లో లభిస్తుంది. ఇవన్నీ నిత్యం తీసుకోవడం వల్ల ఆ పోషకం సమృద్ధిగా అందడమే కాదు.. ఆరోగ్యానికి ఎన్నో రకాలుగా మేలు జరుగుతుంది. ఇంతకీ ఆ ప్రయోజనాలేంటంటే....

- విటమిన్ ఇ శరీరంలోని కణాలను కాపాడటమే కాదు కొత్త కణాల వృద్ధికీ తోడ్పడుతుంది. అలానే గుండె, నరాల వ్యవస్థ, కండరాల పనితీరును మెరుగుపరుస్తుంది. ఎర్రరక్త కణాలను ఆరోగ్యంగా ఉంచుతుంది.
- ఇది చర్మానికి చాలా మేలు చేస్తుంది. చర్మ సంబంధ సమస్యలు తలెత్తకుండా ఉంటాయి. అందుకే ఈ విటమిన్‌ని రకరకాల సౌందర్యోత్పత్తుల తయారీలో వాడుతుంటారు. అయితే అలా ఉపయోగించడం కంటే ఆహార పదార్థాల రూపంలో తీసుకుంటేనే మంచిది.
- రోగనిరోధకశక్తిని పెంచడంలో విటమిన్ ఇ కీలక పాత్ర పోషిస్తుంది. శరీరంలో వాతావరణ మార్పులతో వచ్చే ఇన్‌ఫెక్షన్లను దూరంగా ఉంచుతుంది.
- పై పదార్థాలతోపాటు పాలకూర, పండ్లు, బఠాణీల్లోనూ విటమిన్ ఇ ఉంటుంది. వాటిని తరచూ తీసుకోవడం వల్ల మధుమేహం అదుపులో ఉంటుంది. ఎందుకంటే వీటిల్లో లభించే విటమిన్ ఇ రక్తంలో గ్లూకోజ్ శాతాన్ని సమతుల్యం చేస్తుంది.
- దీన్ని అధికంగా తీసుకోవడం కూడా సరికాదు. ఈ పోషకం రోజుకు 15 మిల్లీగ్రాములు అందితే చాలు. ఇందులో రక్తాన్ని మందంగా చేసే గుణాలుంటాయి. అందుకే శస్త్రచికిత్సలు చేయించుకున్నవారూ, అనారోగ్య సమస్యలున్నవారు వైద్యుల సలహాతోనే ఇవి లభించే ఆహారం తీసుకోవాల్సి ఉంటుంది.




## వరుస నష్టాల నుంచి తేరుకున్న సూచీలు.. మళ్లీ 25 వేల ఎగువకు నిఫ్టీ..



**న్యూఢిల్లీ–నవభూమి:** వరుసగా ఆరు రోజుల నష్టాలకు బ్రేక్ పడింది. భారీ నష్టల నుంచి దేశీయ సూచీలు కాస్త కోలుకున్నాయి. అంతర్జాతీయంగా చమురు ధరలు పెరగడం, ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య ఘర్షణ వాతావరణం కారణంగా గత వారం దేశీయ సూచీలు నష్టాల బాటలో సాగిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా వెలువడిన హర్యానా అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ విజయం సాధించడం, కనిష్టాల వద్ద మదుపర్లు అమ్మకాలు సాగించడం వంటి కారణాలతో దేశీయ సూచీలు లాభాలు దక్కించుకున్నాయి. ఉదయం నష్టాలతో ప్రారంభమైన మార్కెట్లు ఆ తర్వాత లాభాల్లోకి వచ్చాయి. సోమవారం ముగింపు (81, 050)తో పోల్చుకుంటే దాదాపు 200 పాయింట్ల నష్టంతో 80, 826 వద్ద ప్రారంభమైన సెన్సెక్స్ కొద్దిసేపటికే లాభాల్లోకి వచ్చింది. ఒక దశలో 80, 813 వద్ద ఇంట్రాడే కనిష్టాన్ని తాకి అక్కడి నుంచి దాదాపు 900 పాయింట్లకు పైగా లాభపడి 81, 763 వద్ద ఇంట్రా డే గరిష్టాన్ని తాకింది. చివరకు 584 పాయింట్ల లాభంతో 81, 634 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. 217 పాయింట్ల లాభంతో 25, 013 వద్ద స్థిరపడింది. మళ్లీ 25 వేలకు ఎగువన రోజును ముగించింది. బుధవారం ఆర్‌బీఐ ద్రవ్య పరపతి విధాన నిర్ణయాలు వెల్లడి కానున్న నేపథ్యంలో మదుపర్లు ఆసక్తికరంగా ఎదురు చూస్తున్నారు. ఆర్‌బీఐ వడ్డీ రేట్లు తగ్గిస్తుందని ఆశిస్తున్నారు. సెన్సెక్స్‌లో ట్రెంట్, డిక్సన్ టెక్నాలజీస్, బాలకృష్ణ ఇండస్ట్రీస్, ఇండియా మార్ట్ లాభాల బాటలో పయనించాయి. ఎన్ఎండీసీ, ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, టాటా స్టీల్, టైటాన్ కంపెనీ షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి.

## గుడ్ న్యూస్.. దిగొచ్చిన పసిడి ధరలు..




**న్యూఢిల్లీ–నవభూమి:** వరుసగా పెరుగుతూ వస్తున్న బంగారం ధరలకు మంగళవారం బ్రేక్ పడింది. దేశవ్యాప్తంగా పసిడి ధరలు ఇవాళ తగ్గాయి. 24 క్యారెట్ల 10గ్రాముల బంగారం ధర సైతం రూ.10 తగ్గి.. రూ.77,440కి చేరింది. మరోవైపు 10గ్రాముల పసిడి 22క్యారెట్లు ధర రూ.10 తగ్గి, రూ.70,990కి చేరింది. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల పసిడి ధర రూ. 71,140గాను.. 24 క్యారెట్ల బంగారం ధర రూ. 77,590గా ఉంది. చెన్నైలో 22క్యారెట్ల గోల్డ్ ధర రూ. 70,990గాను, 24 క్యారెట్ల పసిడి ధర రూ. 77,440గా ఉంది. కోల్‌కతాలో ప్రస్తుతం 22 క్యారెట్ల పసిడి ధర రూ.70,990 పలుకుతోంది. 24 క్యారెట్ల గోల్డ్.. 77,440గా ఉంది. ముంబయి, పుణె, కేరళలోనూ ఇవే ధరలు కొనసాగుతున్నాయి. బెంగళూరులో 22 క్యారెట్ల గోల్డ్? రూ.70,990గాను.. 24 క్యారెట్ల పసిడి రూ.77,440గా కొనసాగుతోంది.

తెలుగు రాష్ట్రాల్లోనూ పసిడి ధరలు స్వల్పంగా దిగొచ్చాయి. హైదరాబాద్‌లో ప్రస్తుతం 22 క్యారెట్ల గోల్డ్? ధర రూ.70,900గా ఉంది. 24 క్యారెట్ల పసిడి ధర రూ. 77,440గా నమోదైంది. విజయవాడ, విశాఖపట్నంలో కూడా ఈ ధరలే కొనసాగుతున్నాయి. వివిధ దేశాల్లో నెలకొన్న యుద్ధ భయాలు, ఫెడ్ వడ్డీ రేట్ల కోత వంటి అంశాలు పసిడి ధరల్లో హెచ్చుతగ్గులకు కారణమవుతున్నాయని నిపుణులు చెబుతున్నారు.

**వెండి ధరలు..**

దేశంలో వెండి ధరలు పెరిగాయి. 100 గ్రాముల వెండి ధర రూ. 9,680గా ఉంది. కేజీ వెండి రూ.100 పెరిగి.. రూ. 96,800కి చేరింది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ. 1,02,900 పలుకుతోంది.

## అమ్మకానికి హైడెల్‌బర్గ్ సిమెంట్!




**న్యూఢిల్లీ–నవభూమి:** సిమెంట్ రంగంలో స్థిరీకరణ (కన్సాలిడేషన్) కొనసాగుతోంది. బహుళ జాతి సిమెంట్ కంపెనీలు క్రమంగా భారత మార్కెట్ నుంచి తప్పుకుంటున్నాయి. అదానీ గ్రూప్ సిమెంట్ కంపెనీ అంబుజా సిమెంట్, కుమార మంగళం బిర్లా గ్రూప్ సంస్థ అల్ట్రాటెక్ క్రమంగా ఈ బహుళ జాతి కంపెనీల వాటా కొనుగోలు చేస్తూ మార్కెట్‌పై పట్టు పెంచుకుంటున్నాయి. తాజాగా జర్మనీకి చెందిన హైడెల్‌బర్గ్ మెటీరియల్స్ కూడా భారత సిమెంట్ రంగం నుంచి తప్పుకునేందుకు నిర్ణయించింది. లిస్టెడ్ కంపెనీ హైడెల్‌బర్గ్ ఇండియా ఈక్విటీలో తనకు ఉన్న 69.39 శాతం వాటా విక్రయించేందుకు ఈ కంపెనీ అదానీ గ్రూప్ కంపెనీ అంబుజా సిమెంట్‌తో చర్చలు జరుపుతున్నట్టు సమాచారం. రెండు కంపెనీల మధ్య జరుగుతున్న చర్చలు ఫలిస్తే ఈ డీల్ విలువ 120 కోట్ల డాలర్ల (సుమారు రూ.10,000 కోట్లు) వరకు ఉంటుందని భావిస్తున్నారు. కాగా గత ఏడాది అల్ట్రాటెక్ సిమెంట్, జేఎసడబ్ల్యూ సిమెంట్ కూడా హైడెల్‌బర్గ్ సిమెంట్ కొనుగోలుకు ప్రయత్నాలు చేశాయి.

**ఇదీ ప్రస్థానం:** హైడెల్‌బర్గ్ 2006లో మైసూర్ సిమెంట్, కొచ్చిన్ సిమెంట్ కంపెనీల కొనుగోలు ద్వారా భారత సిమెంట్ మార్కెట్లోకి ప్రవేశించింది. అలాగే ఇండోరమా సిమెంట్‌తో జాయింట్ వెంచర్‌ను ఏర్పాటు చేసింది. ప్రస్తుతం హైడెల్‌బర్గ్ మెటీరియల్స్.. హైడెల్‌బర్గ్ సిమెంట్ ఇండియా అనే లిస్టెడ్ కంపెనీ, జువారీ సిమెంట్ అనే అన్‌లిస్టెడ్ కంపెనీల పేర్లతో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఇందులో జువారీ సిమెంట్‌కు ఆంధ్రప్రదేశ్‌లోని ఎర్రగుంట్ల, తెలంగాణలోని సీతాపురం వద్ద సిమెంట్ ప్లాంట్లు ఉన్నాయి. ఇందులో హైడెల్‌బర్గ్ సిమెంట్ ఇండియా మార్కెట్ క్యాప్ రూ.4,957 కోట్ల వరకు ఉంది. రెండు కంపెనీల వార్షిక ఉత్పత్తి సామర్థ్యం 140 లక్షల టన్నుల వరకు ఉంటుంది. అయితే ఈ చర్చలపై హైడెల్‌బర్గ్, అదానీ గ్రూప్ అధికారికంగా నోరు మెదపడం లేదు. హైడెల్‌బర్గ్ ఇండియాకు కర్ణాటకతో పాటు ఉత్తరాది మార్కెట్లలో ప్లాంట్లు ఉన్నాయి. మైసెమ్, జువారీ బ్రాండ్‌తో సిమెంట్‌ను విక్రయిస్తోంది. లాభాల్లో హైడెల్‌బర్గ్ షేరు: ఈ వార్తలతో సోమవారం స్టాక్ మార్కెట్లో హైడెల్‌బర్గ్ సిమెంట్ షేరు లాభాల బాట పట్టింది. మార్కెట్ నష్టాల్లో ఉన్నా బీఎసఈలో ఇంట్రాడేలో హైడెల్‌బర్గ్ సిమెంట్ షేరు 17.95 శాతం లాభంతో 52 వారాల గరిష్ఠ స్థాయి రూ.257.85ని తాకింది. చివరికి 4.03 శాతం లాభంతో రూ.227.40 వద్ద ముగిసింది. ఎన్ఎసఈలోనూ ఇంట్రాడేలో 17.93 శాతం లాభంతో 52 వారాల గరిష్ఠ స్థాయి రూ.258ని తాకాయి. చివరికి 3.85 శాతం లాభంతో రూ.227.19 దగ్గర క్లోజైంది. రెండు స్టాక్ ఎక్స్ఛేంజీల్లో 182.88 లక్షల హైడెల్‌బర్గ్ ఇండియా షేర్లు ట్రేడయ్యాయి.

## లాట్ మొబైల్స్‌లో దసరా, దీపావళి ఆఫర్లు

**హైదరాబాద్:–నవభూమి:** మొబైల్ రిటైల్ చెయిన్ లాట్ మొబైల్స్.. తన 12వ వార్షికోత్సవంతో పాటు దసరా, దీపావళి పండగల సందర్భంగా 'సెలబ్రేట్ విత్ లాట్' పేరుతో ప్రత్యేక ఆఫర్లను ప్రకటించింది. ఇంతకుముందు ఎన్నడు లేని విధంగా స్మార్ట్ ఫోన్లు, స్మార్ట్ టీవీలు, ల్యాప్‌టాప్స్, ఎలక్ట్రానిక్స్ డ్యూరబుల్స్‌పై పలు ఆఫర్లను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు లాట్ మొబైల్స్ డైరెక్టర్ ఎం అఖిల్ వెల్లడించారు. ఇందులో భాగంగా రూ.9,999 వరకు విలువ చేసే ప్రతి కొనుగోలుపై కచ్చితమైన బహుమతులతో పాటు స్మార్ట్‌ఫోన్లు, స్మార్ట్ టీవీలు, ఏసీలు, ల్యాప్‌టాప్స్‌పై 40 శాతం తక్షణ తగ్గింపు సహా 10 శాతం నగదు వాపసు ఆఫర్ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రతి ఒప్పో మొబైల్ కొనుగోలుపై లక్కీ డ్రా ద్వారా రూ.10 లక్షల వరకు నగదు గెలుచుకునే అవకాశంతో పాటు నో కాస్ట్ ఈఎంఐ ఫైనాన్స్ పథకాలు, బ్రాండెడ్ యాక్సెసరీసపై 80 శాతం వరకు తగ్గింపును ఇస్తున్నట్లు తెలిపారు.

## తన కొత్త బ్రాండ్ ప్రచారం విశ్వక్‌దీప్‌తో ఒప్పో ఇండియా దీపావళి వేడుకలు ప్రారంభం







**న్యూఢిల్లీ–నవభూమి:** ఈ దీపావళికి ఒప్పో ఇండియా తన కొత్త క్యాంపెయిన్ విశ్వక్‌దీప్‌తో పండుగ స్ఫూర్తికి మరింత వెలుగుల్ని తీసుకువచ్చింది. ఆకర్షణీయమైన ఫిలిం, కర్షణీయమైన డిజిటల్ అనుభవాల శ్రేణితో ప్రారంభించిన క్యాంపెయిన్ భారతదేశం వ్యాప్తంగా ప్రత్యేకమైన దీపావళి వేడుకలను అన్వేషిస్తూ, భిన్నత్వంలో ఏకత్వం సారాంశాన్ని ప్రబోధిస్తుంది. "ప్రతి దీపావళి విశ్వాసపు దీపాన్ని వెలిగిస్తుంది" అనే సందేశంతో, ఈ పండుగ సీజన్‌లో ప్రజలను, సముదాయాలను అనుసంధానం చేసే లోతైన నమ్మకాన్ని, ఆకాంక్షలను వేడుక చేసుకుం టుంది. హృదయాన్ని కదిలించే యాడ్ ఫిల్మ్, ఒప్పో ఇండియా YouTube, Instag ram, OTT% ప్లాట్‌ఫా రమ్‌లు సినిమాల్లో ప్రత్యక్ష ప్రసారం అవు తుండగా, వీక్షకులను ఆయా ప్రాంతాలకు స్పష్టమైన ప్రయాణాన్ని చేయిస్తుంది. ఇది రాజస్థాన్‌లోని ఇసుకతో నిండిన భూముల్లో ప్రారంభమయ్యే ప్రయాణంలో, అక్కడ ఒక యువకుడు తన స్వస్థలమైన జోధ్‌పూర్‌కు తీవ్రమైన ఇసుక తుఫాను మధ్య ప్రయాణిస్తాడు. ఇంటి పైకప్పుపై అతని తల్లి వెలిగించిన దీపావళి దీపం ద్వారా మార్గనిర్దేశం చేయబడిన ఈ చిత్రం 'తార్ కి దీపావళి' సారాంశాన్ని సంగ్రహిస్తుంది. ఇందులో అందరినీ మంత్రముగ్ధులను చేసే కత్‌పుతలీ కళారూపం ఉంది. ఈ ప్రయాణం హిమాచల్ ప్రదేశ్‌లోని నిర్మలమైన కొండల వైపు కొనసాగుతుంది. ఇక్కడ పురాతనమైన బుధి దీపావళి– దాదాపు ఒక నెల తర్వాత అనేక సంఘాలలో ఆచరించుకుంటారు– అర్ధరాత్రి భోగి మంటలు, నాటి జానపద నృత్యాలు, సంగీతంతో సజీవంగా ఉంటుంది. చివరగా, చలనచిత్రం తీరప్రాంత నగరమైన గోవాకు వెళుతుంది. అక్కడ నరక చతుర్దశి వేడుకలను వీక్షించవచ్చు. అక్కడ నరకాసురుని దిష్టిబొమ్మలను ఊరేగించి, దీపావళి ఉత్సవాల ప్రారంభానికి గుర్తుగా బాణాసంచా మధ్య తెల్లవారుజామున దహనం చేస్తారు. ఈ అనుభవాలను మరింత అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ఒప్పో ఇండియాఒక ఇంటరాక్టివ్ microsite. ని ప్రవేశపెట్టింది. ఇక్కడ వినియోగదారులు ప్రత్యేకమైన దీపావళి సంప్రదాయాలను–ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, గుజరాత్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, అస్సాం, కర్ణాటక, కేరళ, తమిళనాడు ఆంధ్రప్రదేశ్ మొదలైన ప్రాంతాలలో ఎలా ఆచరించుకుంటారో చూడవచ్చు– వారి స్వంత %AI%-ఆధారిత పండుగ పోస్ట్‌కార్డ్‌లను సృష్టించండి. (దిగువ ఉన్న టెంప్లేట్‌లను చూడండి)ఈ క్యాంపెయిన్‌లో ఒప్పో ఇండియాతాజా ఉత్పత్తుల శ్రేణి-Reno12 Pro 5G, F27 Pro+ 5G, A3 Pro 5G%- విపరీతమైన పరిస్థితులను తట్టుకుని, ప్రతిష్టాత్మకమైన క్షణాలను సంగ్రహించడంలో వాటి మన్నిక విశ్వసనీయతను రుజువు చేస్తుంది. విశ్వక్‌దీప్‌తో, మేము దీపావళి విభిన్న సాంస్కృతిక సారాన్ని ఒకచోటకి తీసుకువస్తున్నాము. "ప్రతి దీపావళి విశ్వాసపు దీపాన్ని వెలిగిస్తుంది" అనే సందేశం దీపావళి సమయంలో కుటుంబాలు, స్నేహితులు సంఘాలను విశ్వాసాన్ని, ఆశల వెలుగు ఎలా ఏకం చేస్తుందో తెలియజేస్తుంది. ప్రచారంలో భాగంగా, మేము వివిధ ప్రాంతాల నుండి దీపావళిని అన్వేషించడానికి వారి స్వంత నడిచే పండుగ పోస్ట్‌కార్డ్‌లను రూపొందించేందుకు స్మార్ట్‌ఫోన్ వినియోగదారులను అనుమతించే ఇంటరాక్టివ్ మైక్రోసైట్‌ను రూపొందించాము. అదే విధంగా ఒప్పో ఇండియాబ్రాండ్ మార్కెటింగ్ హెడ్ కరణ్ దువా మాట్లాడుతూ, "మన్నికైన విశ్వసనీయ స్మార్ట్‌ఫోన్‌ల ద్వారా మా వినియోగదారులకు ప్రీమియం అనుభవాలను అందించేందుకు ఒప్పో ఇండియా నిబద్ధతతో నమ్మకం స్థితిస్థాపకత సెంటిమెంట్ ప్రతిధ్వనిస్తుంది" అని వివరించారు. క్యాంపెయిన్‌ను అన్వేషించండి. ఈ దీపావళికి విశ్వాసం కాంతి మనల్ని ఎలా ఏకం చేస్తుందో కనుగొనండి. వీడియోను చూడండి.

ఒప్పో ఇండియాఫెస్టివ్ సేల్– 'పే 0. వర్రీ 0, ?10 లక్షలు గెలుచుకోండి' శుభ సీజన్ కోసం, ఒప్పో ఇండియాతన 'పే 0, వర్రీ 0, 10 లక్షలు గెలుచుకోండి' ఆఫర్‌ను కూడా అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇందులో నో–కాస్ట్ ఈఎంఐలు, జీరో డౌన్ పేమెంట్, జీరో ప్రాసెసింగ్ ఫీజు రెనో వంటి స్మార్ట్‌ఫోన్‌లు 12 ప్రో 5%G% %F27 Pro+ 5G% కొనుగోలుపై తక్షణ క్యాష్‌బ్యాక్‌లు ఉన్నా యి. ఈ ఆఫర్‌లు ఒప్పో ఇండియారిటైల్ స్టోర్‌లు, ఒప్పో e-store, Flipkart, Amazon%లో 5 నవంబరు 2024 వరకు అందుబాటులో ఉన్నాయి. వంబరు 7, 2024లోపు ఒప్పో స్మార్ట్‌ఫోన్‌లను కొనుగోలు చేసిన వారు ఆటోమేటిక్‌గా My OPPO ఎక్స్‌క్లూజివ్ రాఫిల్‌కి అర్హత పొందుతారు 10 లక్షలు, *OPPO Find N3 Flip* ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌లు, ఒప్పో Enco Buds2 TWS, OPPO% ప్యాడ్‌లు, స్క్రీన్ ప్రొటెక్షన్ ప్లాన్, కేర్‌ని చందా, రివార్డ్ పాయింట్లు ఇతర నగదు బహుమతులు గెలుచుకునే అవకాశం ఉంది. పండగ ఆఫర్‌లి: Reno12 Pro 5G F27 Pro+ 5G%తో సహా ప్రసిద్ధ ఒప్పో ఇండియాస్మార్ట్‌ఫోన్‌లలో 12 నెలల వరకు నో–కాస్ట్ EMI ప్లాన్‌లు 18 నెలల 24 నెలల వరకు తక్కువ–ధర EMI ఎంపికలతో కస్టమర్‌లు సౌకర్యవంతమైన చెల్లింపు ఎంపికలను పొందవచ్చు. బజాజ్ ఫైనాన్స్, ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్, హెచ్‌డీబీ ఫైనాన్స్, టీవీఎస్ ఫైనాన్స్ కోటక్ బ్యాంక్ వంటి ప్రముఖ భాగస్వాముల ద్వారా 6 నుంచి 9 నెలల కాల వ్యవధిలో వర్తించే జీరో ప్రాసెసింగ్ ఫీజు స్కీమ్‌ల నుంచి వినియోగదారులు ప్రయోజనం పొందవచ్చు.

## హైదరాబాద్లో ఎలివ్ సెలూన్‌ను ప్రారంభించిన అక్కినేని నాగార్జున..






**హైదరాబాద్–నవభూమి:** హైదరాబాద్ నగరంలో ఎలివ్ సెలూన్ ఏర్పాటైంది. ఈ బ్రాంచ్ ను అక్కినేని నాగార్జున ముఖ్యఅతిథిగా హాజరై లాంచనంగా ప్రారంభించారు. ఎలివ్ సలోన్ హైదరాబాద్లోని లగ్జరీ బ్యూటీ ల్యాండ్ స్కేప్ను పునర్నిర్వచించటానికి హామీ ఇచ్చింది. అబాంట్–గార్డ్ సేవలను ప్రత్యేకమైన పాంపరింగ్ అనుభవాన్ని అందిస్తోంది. ఈ గ్లామరస్ లాంచ్ ఈవెంట్ కు నగరంలోని ప్రముఖులు, సాంఘికవేత్తలు, వ్యాపార దిగ్గజాల వరకు చాలామంది హాజరయ్యారు.


ఉత్కంఠభరితమైన అలంకారాలు, అద్భుతమైన రుచిని అందజేయడం, ఆకర్షణీయమైన సంగీతంతో చిక్ వాతావరణాన్ని సుసంపన్నం చేసేలా అతిథులు లీనమయ్యే అనుభూతిని పొందారు. అతిథులు తలుపుల గుండా నడిచిన క్షణం నుంచి, వారు ఎలివ్ అగ్రశ్రేణి అందం, వస్త్రధారణ సేవల నుంచి కస్టమర్లు ఏమి అశించవచ్చో ముందే తెలియజేస్తూ లగ్జరీ అనుభవాలను అందిస్తున్నారు.

ఎలిద్ సలోన్ సీ ఆదిత్య శర్మ మాట్లాడుతూ.. తన ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. ఈవెంట్లో నాగార్జున హాజరు ప్రాముఖ్యతను హైలైట్ చేశాడు. "నాగార్జున మా మొదటి సెలూని హైదరాబాద్లో ప్రారంభించడం మాకు చాలా సంతోషంగా ఉంది. ఎలివ్ సలోన్ ప్రాతినిధ్యం వహిస్తున్న దానికి ఉన్నత ప్రమాణాన్ని సెట్ చేస్తుంది" అని ఆయన పేర్కొన్నారు.

ప్రారంభోత్సవం సందర్భంగా, నాగార్జున సెలూన్ గురించి తన అభిప్రాయాన్ని పంచుకున్నారు, అతను దుబాయ్ లో కనిపించే విలాసవంతమైన ప్రమాణాలతో పోల్చుతూ, ఇంటీరియర్స్, స్థలం మొత్తం వైటిని ఇష్టపడుతున్నానని పేర్కొన్నాడు. ప్రముఖ వ్యక్తి నుంచి ఈ అమోదం ఎలిస్ సలోన్ శ్రేష్ఠతకు సంబంధించిన నిబద్ధతను హైలైట్ చేస్తుంది.

హైదరాబాద్లోని ప్రముఖుల అభిరుచులకు అనుగుణంగా రూపొందించిన ఎలిపి సెలూస్, లగ్జరీ గ్రూమింగ్లో ఉత్తమమైనది. అంతేకాకుండా బారికి ఉత్తమ గమ్యస్థానంగా మారనుంది. అత్యాధునిక సాంకేతికతలు, కస్టమర్ కేర్ అత్యున్నత ప్రమాణాలను అందించాలనే నిబద్ధతతో భారతదేశంలోని 11. కంటే ఎక్కువ స్లతో అందం అనుభవాన్ని కొత్త శిఖరాలకు ఎలివేట్ చేయడానికి ఎలివ్ సలోన్ సిద్ధంగా ఉందని ఎలివ్ సలోన్ సీఈఓ ఆదిత్య శర్మ తెలిపారు.

## బ్యాంకుల్లో పైసల్లేవ్.. డిపాజిట్లు తగ్గడానికి కారణం ఏంటి?




**న్యూఢిల్లీ–నవభూమి:** దేశీయ బ్యాంకింగ్ వ్యవస్థకు పెద్ద కష్టమే వచ్చిపడింది. డిపాజిట్లు లేక ద్రవ్యలభ్యత కరువైపోయింది మరి. ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ సంస్థ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన పరిశోధనాత్మక నివేదిక.. భారతీయ బ్యాంకులు ఎదుర్కొంటున్న నగదు కొరత, పడిపోతున్న డిపాజిట్లకు అద్దం పడుతున్నది.

**రూ.0.95 లక్షల కోట్లకు పతనం**

దేశీయ బ్యాంకుల్లో నగదు లభ్యత గరిష్ఠంగా రూ.2.86 లక్షల కోట్ల నుంచి రూ.0.95 లక్షల కోట్ల కనిష్ఠానికి దిగజారినట్టు యూనియన్ బ్యాంక్ రిసెర్చ్ రిపోర్టు చెప్తున్నది. కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో బ్యాంకులకు దిశా–నిర్దేశం చేసినప్పటికీ పరిస్థితుల్లో ఎలాంటి మార్పులు కనిపించకపోవడం గమనార్హం. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్.. పదేపదే బ్యాంకుల్లో తరిగిపోతున్న ద్రవ్యలభ్యతపై హెచ్చరికలు చేశారు. చివరకు ఆర్బీఐ కూడా డిపాజిట్ల వృద్ధిపై బ్యాంకులు దృష్టి పెట్టాలని, లేకపోతే సమస్యలు తప్పవని హెచ్చరించింది. ఈ ఏడాది ఆగస్టు 2న బ్యాంకుల్లో రూ.2.56 లక్షల కోట్లుగా ఉన్న ద్రవ్య లభ్యత.. 16న రూ.1.55 లక్షల కోట్లకు పడిపోయింది. 28న ఇది రూ.0.95 లక్షల కోట్లకు దిగజారింది.

**ఇదీ సంగతి..**

బ్యాంకుల్లో ఎఫ్‌డీ అంటే సురక్షితమైన పెట్టుబడి. గృహస్తులు, సీనియర్ సిటిజన్లు, ఇన్వెస్టర్ల ఆసక్తి ఎఫ్‌డీలపైనే. కానీ ఇప్పుడు ట్రెండ్ మారింది. రిస్క్ ఉన్నప్పటికీ అధిక రాబడులనిచ్చే మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడులపైనే దేశీయ మదుపరుల చూపు పడుతున్నది. మ్యూచువల్ ఫండ్స్, ఇన్సూరెన్స్ ఫండ్స్, పెన్షన్ ఫండ్స్‌ల్లోకి గృహస్తులు తమ సేవింగ్స్‌ను పెద్ద ఎత్తున తరలిస్తున్నారని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ కూడా చెప్పారు. ఎఫ్‌డీలపై వడ్డీరేట్లు తక్కువగా ఉండటమే ఇందుకు కారణం. వీటితో పోల్చితే స్టాక్ మార్కెట్ ఆధారిత మ్యూచువల్ ఫండ్ పెట్టుబడుల్లో 2–3 రెట్లు రాబడులు ఎక్కువగా వస్తుండటంతో అంతా ఆవైపే వెళ్తున్నారు. కానీ మార్కెట్లు నష్టపోతే ఇన్వెస్టర్లకూ నష్టాలు తప్పడం లేదు. అయినప్పటికీ ఓవరాల్‌గా లాభాలే కనిపిస్తుండటంతో అంతా ఎఫ్‌డీలకు బదులుగా మ్యూచువల్ ఫండ్లకే ప్రాధాన్యతనిస్తున్నట్టు మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

**కఠిన చర్యలున్నా..**

హై రిస్క్‌తో కూడిన పెట్టుబడుల వైపే దేశంలోని రిటైల్ ఇన్వెస్టర్లు అడుగులు వేస్తుండటంతో మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ.. ఈ పోకడకు బ్రేకులు వేసేందుకు కఠిన చర్యల్నే చేపడుతున్నది. ముఖ్యంగా ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ (ఎఫ్అండ్‌వో) ట్రేడింగ్‌లో పెట్టుబడులపట్ల నిబంధనల్ని కఠినతరం చేసింది. అయితే డిపాజిటర్లను ఆకర్షించేందుకు బ్యాంకులు కూడా వడ్డీరేట్లను పెంచాలన్న అభిప్రాయాలు వస్తున్నాయి. కానీ అదే జరిగితే రుణాలపై వడ్డీరేట్లనూ పెంచాల్సి వస్తుందని బ్యాంకర్లు బదులిస్తున్నారు.

## ఓలా ఎలక్ట్రిక్ షేర్లు డమాల్.. కునాల్ వర్సెస్ భవిష్ అగర్వాల్ సోషల్ మీడియా వార్ కారణమా..?!



**న్యూఢిల్లీ–నవభూమి:** ప్రముఖ కమెడియన్ కునాల్ కమ్రా, ఓలా ఎలక్ట్రిక్ సీఈఓ భవిష్ అగర్వాల్ మధ్య సోషల్ మీడియాలో తలెత్తిన వివాదం.. ఓలా ఎలక్ట్రిక్ షేర్ భారీ పతనానికి కారణమైంది. ఐపీఓ ద్వారా ఇటీవలే దేశీయ స్టాక్ మార్కెట్లలో ఓలా ఎలక్ట్రిక్ లిస్టింగ్ అయింది. కానీ, ఓలా ఎలక్ట్రిక్ తన స్కూటర్ల సర్వీసింగ్ తదితర సేవలపై సోషల్ మీడియాలో కస్టమర్లు చేస్తున్న ఫిర్యాదులపై కునాల్ కమ్రా.. ఎక్స్ (మాజీ ట్విట్టర్)లో పోస్ట్ పెట్టడంతో వివాదం మొదలైంది. ఇటీవల 48 శాతం పతనమైన ఓలా ఎలక్ట్రిక్ షేర్ సోమవారం ఎన్ఎస్ఈలో 8 శాతం నష్టంతో రూ.90.37 వద్ద ట్రేడయింది. ఓలా ఎలక్ట్రిక్ సంస్థలకు తగినన్ని సర్వీస్ సెంటర్లు లేవని, ఫలితంగా కస్టమర్లు విసుగెత్తి పోతున్నారని కునాల్ కమ్రా చేసిన పోస్టుపై భవిష్ అగర్వాల్ రియాక్టయ్యారు. మీ కామెడీ కెరీర్ పూర్తి కాగానే ఇలా పెయిడ్ పోస్టులు పెడుతున్నావని అంటూ.. తమ ఓలా సర్వీస్ స్టేషన్ వద్ద డ్యూటీ చేస్తే కామెడీ షోలతో వచ్చే ఆదాయం కంటే ఎక్కువ ఇస్తానంటూ ప్రతిగా పోస్టు పెట్టారు. కునాల్ కమ్రా కూడా అసంతృప్తిగా ఉన్న కస్టమర్లకు పూర్తిగా రీఫండ్ చేస్తారా అంటూ.. భవిష్ అగర్వాల్‌ను సవాల్ చేశారు. ఓలా ఎలక్ట్రిక్ సీఈఓ భవిష్ అగర్వాల్, కమేడియన్ కునాల్ కమ్రా మధ్య నెటిజన్లు తమ అభిప్రాయాలు షేర్ చేశారు. కస్టమర్ల ఇబ్బందులను పట్టించుకోకుండా ఓ కమేడియన్‌తో వాదనకు దిగడం సరి కాదంటూ భవిష్ అగర్వాల్ తీరును కొందరు నిరసించారు. కునాల్ కమ్రా వంటి వ్యక్తుల పోస్టులు పట్టించుకోవద్దని మరికొందరు వ్యాఖ్యానించారు.

## ఐపీఓ ప్రతిపాదన విత్ డ్రా చేసుకున్న హీరో మోటార్స్.. కారణం చెప్పని ఆటోమొబైల్ సంస్థ..!

**న్యూఢిల్లీ–నవభూమి:** ఆటోమొబైల్ విడి భాగాల తయారీ సంస్థ హీరో మోటార్స్ తన ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ) ప్రతిపాదనను ఉపసంహరించుకుం టున్నట్లు తెలిపింది. ఐపీఓకు అనుమతించాలని కోరుతూ సెబీ ముందు దాఖలు చేసిన డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ (డీఆర్‌హెచ్‌పీ) పత్రాలను ఈ నెల ఐదో తేదీ (శనివారం) ఉపసంహరించుకున్నది. పవన్ ముంజాల్ సోదరుడి కుమారుడు పంకజ్ ముంజాల్ సారథ్యంలోని హీరో మోటో కార్ప్ అనుబంధ సంస్థ హీరో మోటార్స్ గత ఆగస్టులో సెబీ ముందు ఐపీఓకు అనుమతి కోరుతూ డీఆర్‌హెచ్‌పీ దాఖలు చేసింది. రూ.500 కోట్ల నిధుల సేకరణ లక్ష్యంతో ఐపీఓకు వెళ్లాలని హీరో మోటార్స్ తొలుత నిర్ణయించింది. మరో రూ.400 కోట్ల విలువైన షేర్లు గల ఓపీ ముంజాల్ హోల్డింగ్స్, భాగ్యోదయ్ ఇన్వెస్ట్ మెంట్స్, హీరో సైకిల్స్ వాటాను ఆఫర్ ఫర్ సేల్ ద్వారా విక్రయించాలని యోచించారు. ప్రస్తుతం హీరో మోటార్స్ ప్రమోటర్లకు సంస్థలో 91.65 శాతం వాటా ఉంది. ఓపీ ముంజాల్ కు హీరో మోటార్స్ లో 71.75 శాతం వాటా, భాగ్యోదయ్ ఇన్వెస్ట్ మెంట్స్ కు 6.28 శాతం, హీరో సైకిల్స్ కు 2.03 శాతం వాటాలు ఉన్నాయి. ఆఫర్ ఫర్ సేల్ ద్వారా ఓపీ ముంజాల్ రూ.250 కోట్ల విలువైన షేర్లు, భాగ్యోదయ్ ఇన్వెస్ట్ మెంట్స్ అండ్ హీరో సైకిల్స్ రూ.75 కోట్ల విలువైన షేర్లు విక్రయించాలని భావించారు. టూ వీలర్స్ ప్రత్యేకించి బీఎండబ్ల్యూ, డుకాటీ, హార్లీ డేవిడ్సన్ వంటి గ్లోబల్ సంస్థలకు ఇంజిన్, ట్రాన్స్ మిషన్ కాంపొనెంట్లను హీరో మోటార్స్ అందిస్తున్నది. గత ఆర్థిక సంవత్సరంలో పవర్ ట్రైన్ సొల్యూషన్స్ ద్వారా 49 శాతం ఆదాయం, అల్లాయ్ అండ్ మెటాలిక్ (ఏ అండ్ ఎం) బిజినెస్ సెగ్మెంట్ ద్వారా 51 శాతం ఆదాయం సంపాదించింది. భారత్ నుంచి 59 శాతం రెవెన్యూ, యూరప్ దేశాల నుంచి 29 శాతం, అమెరికా నుంచి 8 శాతం రెవెన్యూ పొందింది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
8 హైదరాబాద్ బుధవారం 09 ; అక్టోబర్ ; 2024

## నటుడు రాజేంద్రప్రసాద్‌కు మాజీ మంత్రి తలసాని పరామర్శ



సినీ నటుడు ను మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పరామర్శించారు. ఇటీవల రాజేంద్రప్రసాద్ కూతురు గాయత్రి మరణించారు. ఆ విషయం తెలుసుకున్న తలసాని కూకట్‌పల్లిలోని వారి నివాసానికి వెళ్లి గాయత్రి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాజేంద్రప్రసాద్, ఇతర కుటుంబ సభ్యులతో తలసాని మాట్లాడారు. వారికి ధైర్యం చెప్పారు. కాగా రాజేంద్రప్రసాద్ కుమార్తె గాయత్రి (38) గుండెపోటుతో కన్నుమూశారు. గత శనివారం ఆమెకు ఛాతిలో నొప్పి రావడంతో హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గాయత్రి తుదిశ్వాస విడిచారు.కాగా, రాజేంద్రప్రసాద్‌కు కుమార్తె గాయత్రితోపాటు ఒక కుమారుడు కూడా ఉన్నారు. గాయత్రిది ప్రేమ వివాహం. ఆమెకు ఓ కూతురు ఉంది. కూతురు అకాల మరణంతో రాజేంద్రప్రసాద్ తీవ్ర మానసిక ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలో ఆయనను పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు కలిసి పరామర్శిస్తున్నారు.

నవచిత్ర





## శోభిత డ్రీమ్ రాష్ట్రపతి దగ్గర పనిచేయడమా?

కొందరు విషయంలో లక్ష్యాలు మధ్యలో మారిపోతుంటాయి. డాక్టర్ అవ్వాలనుకున్న వాళ్లు యాక్టరవుతారు. యాక్టర వ్వాలనుకున్న వాళ్లు డాక్టర్లు అవుతుంటారు. ఇది సహజంగా హీరోయిన్ల నోట ఎక్కువగా వినిపించే మాట. కానీ దేశ ప్రథమ పౌరుడు రాష్ట్రపతి దగ్గర పనిచేయాలనుకున్న వాళు హీరోయిన్ అవుతారనుకున్నారా? అంటే అందుకు ఉదహారణ తెలుగు అమ్మాయి శోభిత ధూళిపాళ. బాగా చదువుకునే తెలివైన అమ్మాయి నటిగా ఎలా మారిందో? ఆమె మాటల్లోనే.. లక్ష్యం లేకుండానే సినిమా రంగంలోకి వచ్చాను. మోడల్ గా ఆడిషన్స్ కి వెళ్లినప్పుడు చాలా సంఘటనలు ఎదురయ్యాయి. అవి నన్నెంతో బాధించాయి. కానీ అవే తెలియకుండా నాలో పట్టుదల పెంచాయి. అవన్నీ గుర్తు చేసుకుంటే ఎంతో ఆశ్చర్యంగా అనిపిస్తుంది. నాన్న నేవీ ఆఫీసర్ కావడం..అమ్మ టీచర్ కావడంతో ఇంట్లో కేబుల్ కనెక్షన్ కి బధులు లైబ్రెరీ ఉండేది. దీంతో చదవడం హాబీగా మారిపోయింది. ఊహ తెలిసాక చదివిన తొలి పుస్తకం ఇంటర్ లో ఉన్నప్పుడు ఆర్థిక విషయాలకు సంబంధించిన వార్తలు చదివేదాన్ని. రాష్ట్ర పతి దగ్గర ఛీఫ్ ఎకనామిక్ అడ్వైజర్ గా పనిచేయాలని కలలు కనేదాన్ని.

క్లాస్ లో అమ్మాయిలంతా రణబీర్ కపూర్ క్రష్ అంటే? ఆ హీరో అంటే ఇష్టం అంటుంటే? నేను మాత్రం ఆర్బీఐ గవర్నర్ రాజన్, చిదంబరం, శశిథరూర్ గురించి మాట్లాడేదాన్ని. దీంతో అంతా నన్ను చాలా వింతగా చూసేవారు. వైజాగ్ లో ఇంటర్ పూర్తి చేసిన తర్వాత ముంబై వచ్చి డిగ్రీ చేరా. అప్పుడే మిస్ ఇండియా పోటీల్లో పాల్గొన్నాక మోడలింగ్ చేయాలనుకున్నా. అలా ప్రయాణం మొదలు పెట్టాను. శోభిత త్వరలో అక్కినేని ఇంట కోడలిగా అడుగు పెట్టనున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే నాగచైతన్య తో ఎంగేజ్మెంట్ కూడా పూర్తయింది. ఇరుకుటుంబ సభ్యుల సమక్షంలో సింపుల్ గా ఈ వేడుక జరిగింది. వివాహం కూడా నిరాడంబరంగానే జరిగే అవకాశం ఉంది. నాగార్జున తన క్లోజ్ స్నేహితుల్ని మాత్రమే ఆహ్వానించే


## కియారాతో యశ్ రొమాన్స్ పోటీ పడాల్సిందే!





యశ్ కథనాయకుడిగా గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో పాన్ ఇండియాలో 'టాక్సిక్' చిత్రం తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. 'కేజీఎఫ్' తర్వాత యశ్ నుంచి రిలీజ్ అవుతోన్న సినిమా కావడంతో అంచనాలు పీక్స్ లో ఉన్నాయి. 'టాక్సిక్' ఎలా ఉండబోతుంది? అన్న దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ సినిమాని భారీ కాన్వాస్ పైనే తెర కెక్కిస్తున్నారు. నయనతార, కియారా అద్వాణీ, హ్యూమా ఖురేషీ, కరీనా కపూర్ ఇలా బాలీవుడ్ స్టార్లు అంతా భాగమవుతున్నారు. ఇందులో యశ్ కిజోడీగా మాత్రం కియారా నటిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఓ యాక్షన్ షెడ్యూల్ పూర్తి చేసు కుంది. తాజాగా కొత్త షెడ్యూల్ ముంబైలో ప్రారంభించేందుకు రెడీ అవుతున్నారు. దీని కోసం ప్రత్యేకంగా ముంబైలో కొన్ని సెట్లు సిద్ధం చేస్తున్నారు. అందుకోసం కోట్ల రూపాయలు వెచ్చి స్తున్నారు. సన్నివేశాలన్నీ సెట్లలోనే షూట్ చేయాల్సి రావడంతో? ప్రత్యేకంగా వాటిని సిద్ధం చేస్తున్నారు. ఈ నెలఖరు నుంచి షూటింగ్ ప్రారంభమవుతుందని సమాచారం. ఇందులో కియారా-యశ్ లపై కొన్ని కీలక రొమాంటిక్ సన్నివేశాలు చిత్రీకరించనున్నట్లు సమాచారం. ఈ షెడ్యూల్ దాదాపు 45 రోజుల పాటు ఉంటుందిట. అంటే కీలక నటీనటులపై కొన్ని యాక్షన్ ఎపిసోడ్లు కూడా ఈ షెడ్యూల్ లో షూట్ చేస్తారని తెలుస్తోంది. రొమాంటిక్ సన్నివేశాల్లో ఇంతవరకూ యశ్ నటించింది లేదు. నటించినా అవి కేవలం కన్నడ వరకే పరిమితం. 'కేజీఎఫ్' లో ఆ ఛాన్స్ రాలేదు. కానీ టాక్సిక్ లో కియారాతో రొమాన్స్ కి స్కోప్ ఎక్కువగానే ఉంది. లేడీ డైరెక్టర్ అయినా ఈ విషయంలో ఎక్కడా రాజీ పడటం లేదు. ఇద్దరి మధ్య కెమిస్ట్రీని హైలైట్ చేస్తూ కొన్ని రొమాంటిక్ సీన్స్ రాసారు. వాటికి అనుగుణంగానే షూటింగ్ నిర్వహిస్తారు. సదరు దర్శకురాలు పాన్ ఇండియా మార్కెట్ కి రొమాన్స్ కూడా కీలకంగా భావించినట్లు తెలుస్తోంది. రొమాంటిక్ సన్నివేశాల్లో కియారా చెలరేగుతుంది. ఇప్పటికే ఆమె ఆ తరహా చిత్రాలు చేసింది. హీరోలతో ఇంటిమేట్ సీన్లు..లిప్ లాకులు ఆరంభంలోనే చేసింది. అలాంటి భామతో యశ్ ఇప్పుడు వాటిలో పోటీ పడాల్సిన సమయం వచ్చింది.

## చరిత్రను తిరగరాసిన 'తుంబాడ్'.. రీ రిలీజ్‌లో రూ.35 కోట్ల కలెక్షన్స్




కొన్ని సినిమాలను మాటల్లో వర్ణించడానికి పదాలు చాలవు. డిక్షనరి కొనుక్కొని కొత్త కొత్త పదాలను వెతుక్కోవాల్సి ఉంటుంది. అలా మాటల్లో చెప్పలేని సినిమాల్లో 'తుంబాడ్' ఒకటి. మైథలాజికల్ హారర్ బ్యానర్‌లో వచ్చిన ఈ మూవీకి రాహి అనిల్ బార్వే, ఆనంద్ గాంధీ సంయుక్తంగా దర్శకత్వం వహించారు. ఇక 2018లో చిన్న సినిమాగా విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద హిట్టు కొట్టడమే కాకుండా రూ.13 కోట్ల వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా ప్రమోషన్స్ సరిగ్గా లేకపోవడం, కరోనా రావడంతో ప్రేక్షకుల ఆసక్తి చూపలేదు. అయితే లాక్‌డౌన్ టైంలో ఓటీటీలోకి వచ్చిన తర్వాత ఈ సినిమా దశ పూర్తిగా మారిపోయింది.ఈ చిత్రం చూసిన ప్రేక్షకులు ఇంత మంచి సినిమాను థియేటర్‌లో ఎలా మిస్ అయ్యామంటూ కామెంట్లు పెట్టారు. అయితే తాజాగా ఈ చిత్రం రీ రిలీజ్ అయిన విషయం తెలిసిందే. హిందీ భాషలో రీ రిలీజ్ అవ్వగా.. రీ రిలీజ్ అయిన సినిమాలలో సరికొత్త రికార్డును సృష్టించింది. సెప్టెంబరు 13న మళ్లీ ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'తుంబాడ్' మొదటి వారమే కలెక్షన్ల సునామీ సృష్టించింది. ఫస్ట్ వీకే ఏకంగా రూ. 13 కోట్లు వసూళ్లను సాధించింది. ఇక రెండో వారం రూ.12 కోట్లు మూడో వారం రూ.4 కోట్ల వసూళ్లను రాబట్టి.. మొత్తం ఇప్పటివరకు రూ.35 కోట్ల వసూళ్లను రాబట్టింది. ఇక రీ రిలీజ్ అయిన చిత్రాలతో ఇప్పటివరకు అత్యధిక కలెక్షన్స్ సాధించిన చిత్రంగా ఈ చిత్రం రికార్డు సాధించింది. దీని తర్వాత స్థానంలో దళపతి విజయ్ నటించిన గిల్లీ చిత్రం ఉంది. ఈ సినిమా రూ. 32 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది.

## ఒకే పార్ట్‌లో ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ ప్రాజెక్ట్.. హీరోయిన్ ఎవరంటే.?



టాలీవుడ్ అగ్ర కథానాయకుడు యంగ్ టైగర్ ఎన్టీఆర్ ప్రస్తుతం దేవర సక్సెస్‌ను ఎంజాయ్ చేస్తున్నాడు. కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలవడమే కాకుండా వరల్డ్ వైడ్‌గా రూ.460 కోట్ల వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా అనంతరం కన్నడ స్టార్ దర్శకుడు కేజీఎఫ్, సలార్ చిత్రాల ఫేమ్ ప్రశాంత్ నీల్ తో తారక్ సినిమా చేయబోతున్న విషయం తెలిసిందే. రానున్న ఈ సినిమాకు డ్రాగన్ అనే టైటిల్‌ను అనుకుంటున్నారు. ఇప్పటికే పూజ కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈ చిత్రం అక్టోబర్ నుంచి షూటింగ్ ప్రారంభించనుంది.

ఇదిలావుంటే తాజాగా ఈ మూవీకి సంబంధించి సాలిడ్ అప్‌డేట్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఈ మూవీలో 'సప్త సాగరాలు దాటి' చిత్రం హీరోయిన్ రుక్మిణి వసంత్ కథానాయికగా నటించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. అలాగే ఈ మూవీని ఒకటే పార్ట్‌లో ఫినిష్ చేయనున్నట్లు తెలుస్తుంది. మరోవైపు తారక్ జనవరి నుంచి ఈ మూవీ షూటింగ్‌లో పాల్గొనబోతున్నట్లు సమాచారం. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇక ఈ సినిమాను సంక్రాంతి కానుకగా జనవరి 09 2026లో విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు.

## గుడ్ న్యూస్ చెప్పిన అక్షర్ పటేల్.. స్పెషల్ వీడియో షేర్ చేసిన స్టార్ క్రికెటర్



**అహ్మదాబాద్-నవభూమి:** టీమ్ ఇండియా ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ గుడ్ న్యూస్ చెప్పారు. తాను త్వరలో తండ్రి కాబోతున్నట్లు వెల్లడించారు. తన భార్య మేహ పటేల్ ప్రెగ్నెన్సీ వార్తను సోషల్ మీడియా ద్వారా అభిమానులతో పంచుకున్నారు. ఈ మేరకు సీమంతం వీడియోను షేర్ చేశారు. తమ మొదటి బిడ్డకు స్వాగతం పలికేందుకు సద్ధమవుతున్నట్లు తెలిపారు. త్వరలో తమ జీవితాల్లోకి ఆనందం రాబోతోంది.. అంటూ వీడియోకి క్యాప్షన్ ఇచ్చారు. ప్రస్తుతం ఈ వీడియో తెగ వైరల్ అవుతోంది. ఇది చూసిన నెటిజన్లు, అభిమానులు, పలువురు సెలబ్రిటీలు అక్షర్ పటేల్ జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. అక్షర్ పటేల్ మేహ పటేల్‌ది ప్రేమ వివాహం. చాలా కాలంగా డేటింగ్ చేసిన వీరిద్దరూ.. గతేడాది జనవరి 26న వివాహ బంధంతో ఒక్కటయ్యారు. గుజరాతీ సంప్రదాయం ప్రకారం వీళ్ల పెళ్లి జరిగింది.

## ఈడీ విచారణకు కాంగ్రెస్ నేత అజారుద్దీన్



**హైదర్‌బాద్-నవభూమి:** తెలంగాణ కాంగ్రెస్ కమిటీ వరింగ్ ప్రెసిడెంట్, హెచ్‌సీఏ మాజీ అధ్యక్షుడు, భారత క్రికెట్ మాజీ కెప్టెన్ మహమ్మద్ అజారుద్దీన్ విచారణకు హాజరయ్యారు. హెచ్‌సీ ఏలో రూ.20 కోట్ల మోసం వ్యవహా రంలో ఇటీవల ఆయనకు ఈడీ నోటీసులు జారీచేసింది. దీంతో మంగళవారం హైదరాబాద్ లోని ఆ సంస్థ కార్యాలయంలో విచారణకు వచ్చారు. ఈ సందర్భంగా అజహర్ మాట్లాడుతూ.. తనపై వచ్చినవి తప్పుడు ఆరోపణలని చెప్పారు.

2019 నుంచి 2023 వరకు హెచ్‌సీఏలో జరిగిన అక్రమాలపై ఉప్పల్ పోలీస్ స్టేషన్‌లో పలు ఫిర్యాదులు ఉన్నాయి. వీటికి తోడు ఉప్పల్ స్టేడియంలో హెచ్‌సీఏ అక్రమాలపై ఏసీబీ అధికారులు సైతం పలు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. వీటి ఆధారంగా ఈడీ అధికారులు ఈసీఆర్ నమోదు చేశారు. అజారుద్దీన్ పదవీ కాలంలో క్రికెట్ బాల్స్, బకెట్ చైర్స్, జిమ్ పరికరాలకు కొనుగోళ్లలో భారీగా అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. గతంలోనే హెచ్‌సీఏలో అక్రమాలపై ఈడీ నజర్ పెట్టింది. ఈ నేపథ్యంలో పూర్తిస్థాయిలో హెచ్‌సీఏ లోని అక్రమాలపై విచారణకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రంగంలోకి దిగింది. కాగా ఇదే కేసులో మాజీ క్రికెటర్లు అర్షద్ అయూబ్, శివలాల్ యాదవ్‌ను గత డిసెంబర్‌లో ఈడీ అధికారులు విచారించారు.

నవక్రీడ

## పుంజుకున్న వినేశ్ పోగట్.. రెజ్లర్ గెలుపు




**న్యూఢిల్లీ-నవభూమి:** హర్యానా అసెంబ్లీలో ఎన్నికల ఫలితాలు టెన్షన్ పుట్టిస్తున్నాయి. బీజేపీ, కాంగ్రెస్ కూటమి మధ్య ఆసక్తికర పోరు సాగుతోంది. జులానా నియోజవకర్గం నుంచి పోటీ చేసిన రెజ్లర్ వినేశ్ ఫోగట్ ప్రస్తుతం పుంజుకున్నారు. ఏడు రౌండ్లు ముగిసే వరకు ఆమె తన ప్రత్యర్థి కన్నా 38 ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు. ఓ దశలో రెజ్లర్ వినేశ్ వెనుకంలో ఉన్నారు. అయిదు రౌండ్ల లెక్కింపు వరకు ఆధిక్యంలో ఉన్న బీజేపీ అభ్యర్థి యోగేశ్ కుమార్ ప్రస్తుతం వెనుకబడ్డారు. ఏడు రౌండ్లు ముగిసే వరకు వినేశ్‌కు 30303 ఓట్లు, యోగేశ్‌కు 30265 ఓట్లు పోలయ్యాయి. ఓవరాల్‌గా హర్యానాలో బీజేపీ 49 సీట్లతో ఆధిక్యంలో ఉన్నది. 35 స్థానాల్లో కాంగ్రెస్ లీడింగ్‌లో ఉన్నది. అయితే ఫలితాలు తారుమారయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. రెజ్లర్ వినేశ్ తాజా సమాచారం ప్రకారం 12 రౌండ్లు పూర్తి అయ్యే వరకు 4,988 ఓట్లతో ఆధిక్యంలో ఉన్నారు.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**